# వాస్తవం

మార్నింగ్ ఎడిషన్

డెయిలీ.ఇన్

ఉన్నది ఉన్నట్లుగా

డిజిటల్ పత్రిక

బుధవారం

08.10.2025









## డిజిటల్ వ్యవసాయంలో అగ్రగామిగా తెలంగాణ

కటింగ్ ఎడ్జ్ టెక్నాలజీస్‌తో

చిన్న, సన్నకారుల రైతుల అనుసంధానం

సాగు వ్యయం, రసాయనాల

వినియోగాన్ని తగ్గించడమే లక్ష్యం

జర్మనీ పరిశోధన సంస్థ 'ఫ్రాన్‌హెూఫర్ హెచ్‌హెచ్‌ఐ'

ప్రతినిధులతో మంత్రి శ్రీధర్ బాబు భేటీ

13

# స్థానికంపై నేడు స్పష్టత

- బీసీ రిజర్వేషన్లను విచారించనున్న హైకోర్టు
- హైకోర్టులో ఏం తేలనున్నదని సర్వత్రా ఉత్కంఠ






**రాష్ట్రంలో** స్థానిక సం స్థల ఎన్నికల నిర్వహణ అంశంపై నేడు (బుధవారం) స్పష్టత రానుంది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కేటాయిస్తూ ప్రభుత్వం విడుదల చేసిన జీవో 9ను సవాలు చేస్తు హైకోర్టులో దాఖలైన పిటిషన్లపై బుధ వారం విచారణ జరగనుంది. జీవో ప్రకారం రాష్ట్రంలో అన్ని సామాజిక వర్గాలకు కలిపి రిజర్వేషన్లు 50 శాతానికి మిం చుతున్నాయని, ఇది సుప్రీంకోర్టు తీర్పునకు, పంచాయ తీరా జ్ చట్టానికి విరుద్ధమంటూ పలువురు హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. ఆ పిటిషన్లను అక్టోబరు 8న (బుధవారం) విచారిస్తారనని చెప్పి హైకోర్టు సెప్టెంబరు 27న విచారణను వాయిదా వేసింది. సత్వరమే తేల్చాలం టూ సుప్రీంకోర్టులోనూ పిటిషన్లు దాఖలయ్యాయి. హైకోర్టులో విచారణ జరగకముందే సుప్రీంకు వెళ్లడంతో ఆ పిటిషన్లను తిరస్కరిస్తున్నట్టు సుప్రీంకోర్టు సోమవారం చెప్పింది. దాంతో హైకోర్టు ఏం తేలుస్తుందన్న అంశం ఉత్కంఠగా మారింది.

## బీసీ రిజర్వేషన్లకు చేయాల్సిందంతా చేశాం



**హైదరాబాద్ :** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించే విషయంలో చట్టపరంగా చేయాల్సిందంతా పద్ధతి ప్రకారం చేశామని, దీనిపై హైకోర్టులో జరిగే విచారణలో బలమైన వాదనలు వినిపిద్దామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. న్యాయస్థానాల సూచనలకు అనుగుణంగా కులగణన సర్వే నిర్వహించి.. ఎంపిరికల్ డాటా ఆధారంగా బీసీలకు రిజర్వేషన్ కల్పించామన్నారు. ఇందుకు సంబంధించి ప్రభుత్వం జారీ చేసిన జీవో 9 న్యాయసమీక్షకు నిలుస్తుందన్న విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. హైకోర్టులో బుధవారం విచారణ జరుగుతున్న సంద ర్భంలో బీసీ మంత్రులంతా అక్కడే ఉండి పర్యవేక్షించాలని సూచించారు. జీవో 9ను కొట్టివేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌ను హైకోర్టు బుధవారం విచారించనున్న నేపథ్యంలో సీఎం రేవంత్‌రెడ్డి తన నివాసంలో డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క, టీపీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షీ నటరాజన్, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఉత్తమ్ కుమార్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరితో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. రిజర్వేషన్‌కు అనుకూలంగా అఫిడవిట్ ఇచ్చి.. కేసులో ఇంప్లీడ్ అయినవారు కూడా విచారణ సందర్భంగా అందుబాటులో ఉండాలన్నారు. సమావేశం నుంచే ప్రముఖ న్యాయవాది, కాంగ్రెస్ ఎంపీ అభిషేక్ సింఘ్వీకి ఫోన్ చేసి.. ప్రభుత్వం తరపున వాదనలు వినిపించాలని కోరారు. ఈ కేసుకు సంబంధించి పూర్వాపరాలు ఆయనకు వివరించారు. కాగా, సింఘ్వీ వర్చువల్‌గా వాదనలు వినిపించనున్నారు.

**హైకోర్టులో బలమైన వాదన వినిపిద్దాం**

**బీసీ రిజర్వేషన్లకు చేయాల్సిందంతా చేశాం**


**జీవో 9 నిలబడుతుందనే నమ్ముతున్నా**

**ప్రభుత్వం తరపున అభిషేక్ సింఘ్వీ వాదిస్తారు**

**మంత్రులతో సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి**

## జాజుల శ్రీనివాస్ గౌడ్, ఇందిరా శోభన్ ఇంప్లీడ్

బీసీల జనాభా, వెనుకబాటుతనానికి సంబంధించి కచ్చితమైన ఎంపరికల్ డేటాను ఆధారంగానే చేసుకునే రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించిందని, బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్‌లను కొట్టేయాలని బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జాజుల శ్రీనివాసగౌడ్, కాంగ్రెస్ నేత ఇందిరా శోభన్ హైకోర్టును కోరారు. బీసీ రిజర్వేషన్ల కేసులో వారు వేర్వేరుగా ఇంప్లీడ్ పిటిషన్‌లు దాఖలు చేశారు. బీసీ బిల్లులకు అసెంబ్లీ, మండలి ఏకగ్రీవంగా ఆమోదం తెలిపాయని, జీవోను వ్యతిరేకించడంలో అర్థం లేదని అన్నారు. ఈ కేసులో తమ వాదనలు కూడా వినాలని హైకోర్టుకు విజ్ఞప్తి చేశారు.



## 35 ఏళ్ల తర్వాత జూపార్కులోకి జీబ్రాలు

**హైదరాబాద్:** జవహర్‌లాల్ నెహ్రూ జంతు ప్రదర్శనశాల (జూపార్కు) లోని ఎన్‌క్లోజర్‌లోకి గుజరాత్ నుంచి తీసుకువచ్చిన మూడు జీబ్రాలను వదిలారు. సోమవారం 62వ జూ డే ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ డాక్టర్ సి.సువర్ణ పాల్గొని సందర్శకులు తిలకించడానికి వీలుగా జీబ్రాలను ఎన్‌క్లోజంలోకి వదిలారు. 35 ఏళ్లుగా జూపార్కులో జీబ్రాలు లేవు. ఈ లోటును పూడ్చుడానికి అధికారులు జీబ్రాలను తీసుకువచ్చారు. అందులో రెండు ఆడ, ఒకమగ జీబ్రా ఉన్నాయి. జంతు మార్పిడిలో భాగంగా వంతారా జూపార్కుకు 20 మూషిక జింకలను ఇచ్చి, అక్కడి జూపార్కు నుంచి జీబ్రాలను తీసుకువచ్చినట్లు అధికారులు తెలిపారు.

## భౌతిక శాస్త్రంలో ఈ ఏడాది ముగ్గురికి నోబెల్ పురస్కారం




**స్టాక్‌హోమ్:** ఈ ఏడాది భౌతికశాస్త్రంలో ముగ్గురు శాస్త్రవేత్తలకు నోబెల్ బహుమతి దక్కింది. జాన్ క్లార్క్, మైఖేల్ హెచ్ దేవరేట్, జాన్ ఎం మార్టినిస్‌లకు సంయుక్తంగా అవార్డును ప్రకటించారు. ఎలక్ట్రిక్ సర్క్యూట్‌లో సంభవించే ఎనర్జీ క్వాంటిజేషన్‌పై చేపట్టిన డిస్కవరీకి గుర్తింపుగా వారిని ఈ పురస్కారం వరించింది. ఓ చిప్‌పై నిర్వహించిన పరీక్షల ద్వారా క్వాంటమ్ ఫిజిక్స్ గురించి ఆ శాస్త్రవేత్తలు వెల్లడించారు. క్వాంటమ్ మెకానికల్ టన్నెలింగ్ గురించి కూడా ఎలక్ట్రిక్ సర్క్యూట్ ద్వారా పరీక్షించారు. క్వాంటమ్ మెకానికల్ లక్షణాల గురించి మాక్రోస్కోపిక్ స్థాయిలో పరీక్షలు చేపట్టవచ్చు అని ఈ శాస్త్రవేత్తలు నిరూపించారు.

## పార్టీ గుర్తింపుపై హైకోర్టును ఆశ్రయించిన తీన్మార్ మల్లన్న



**హైదరాబాద్ :** తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపకులు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న (చింతపండు నవీన్) తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. రాజకీయ పార్టీ గుర్తింపు, గుర్తుపై హైకోర్టులో మల్లన్న పిటిషన్ దాఖలు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు వీలు కల్పించాలని పిటిషనర్ నవీన్ కోరారు. ఈ పిటిషన్‌పై మంగళవారం హైకోర్టులో విచారణ జరిగింది. పిటిషనర్ అభ్యర్థనను పరిశీలించి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల సంఘానికి హైకోర్టు ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది.

## హైదరాబాద్‌లో భారీగా గంజాయి పట్టివేత



**హైదరాబాద్:** భాగ్యనగరంలో పోలీసులు మంగళవారం తనిఖీలు చేశారు. ఈ తనిఖీల్లో లింగంపల్లిలో భారీగా గంజాయిని పట్టుకున్నారు. చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో 45 కేజీల గంజాయి పట్టుకున్నారు మాదాపూర్ ఎస్‌ఓటీ పోలీసులు. ట్రైన్‌లో విశాఖపట్నం నుంచి హైదరాబాద్‌కి గంజాయిని తరలిస్తోంది ఓ ముఠా.పక్కా సమాచారంతో రంగంలోకి దిగిన మాదాపూర్ ఎస్‌ఓటీ పోలీసులు గంజాయిని పట్టుకున్నారు. సుమారు రూ. 24లక్షలు విలువ చేసే 45 కేజీల గంజాయి, మూడు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. నిందితులు పంగి వెంకట్‌తో పాటు దివ్య రాణి, బుల్కి అనే ఇద్దరు మహిళలను అరెస్ట్ చేశారు పోలీసులు. నిందితులపై ఎన్డీపీఎస్ యాక్ట్ కింద కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నట్లు మాదాపూర్ ఎస్‌ఓటీ పోలీసులు పేర్కొన్నారు.



# మృతుడి కుటుంబానికి రజక సంఘం ఆర్థిక సహాయం

**వాస్తవం : జగదేవపూర్**

కుకునూరుపల్లి మండల పరిధిలోని చిన్న కిష్టాపూర్ గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన జూపల్లి సాయిలు (70) కుటుంబ సభ్యులను మంగళవారం గజ్వేల్ నియోజకవర్గ రజక సంఘం అధ్యక్షుడు రాచమల్ల ఎల్లేష్ ఆధ్వర్యంలో జగదేవ్ పూర్ మండల రజక సంఘం నాయకులు పరామర్శించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి 5000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం రజక సంఘం అధ్యక్షుడు రాచమల్ల ఎల్లేష్ మాట్లాడుతూ ఉమ్మడి జగదేవ్ పూర్ మండల రజక సంఘం ఏర్పాటులో జూపల్లి సాయిలు క్రియాశీలక పాత్ర పోషించారన్నారు. మండలంలో రజకుల సమస్యల పరిష్కారం కోసం అమూల్యమైన సలహాలు అందించారని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల రజక సంఘం నాయకులు గజ్వేల్ నియోజకవర్గ రజక సంఘం కోశాధికారి మెతుకు నరసింహులు రాచమల్ల నరసింహులు జూపల్లి రాజశేఖర్ చిన్న కిష్టాపూర్ రజక సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# వైద్య బృందాన్ని అభినందించిన జిల్లా కలెక్టర్



**వాస్తవం:పెద్దపల్లి ఆర్ సీ**

పెద్దపల్లి జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రులలో రోగులకు మంచి వైద్య సేవలు అందిస్తున్న సిబ్బందికి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రత్యేక అభినందనలు తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పెద్దపల్లి ఎం.సి. హెచ్‌ను సందర్శించి వైద్య బృందాన్ని అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలోని మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో రికార్డు స్థాయిలో 250 ప్రసూతులు నిర్వహించినందుకుగాను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. శ్రీధర్‌ని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. వాణి శ్రీ ఆసుపత్రి ఆర్ ఎం ఓ డా. విజయ్ కుమార్ లను, ఆసుపత్రి గైనకాలజిస్టులు, పీడియాట్రిక్, రేడియాలజీ వైద్యులను, ఓటి సిబ్బంది, లేబర్ రూమ్ సిబ్బందిని సన్మానం చేశారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట డి సి హెచ్ ఎస్ డాక్టర్ శ్రీధర్, డి ఎం అండ్ హెచ్ ఓ వాణిశ్రీ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పదోన్నతి పొందిన ఉపాధ్యాయునికి ఘనంగా సన్మానం



**వాస్తవం:ఏర్గట్ల :** మోర్తాడ్ మండలంలో (ఎస్ జిటి) గా విధులు నిర్వహించిన మగ్గిడి ప్రవీణ్, ఇటీవల స్కూల్ అసిస్టెంట్ (మ్యాథ్స్) హోదాలో పదోన్నతి పొంది ఏర్గట్ల మండలంలోని తొర్తి జిల్లా పరిషత్ పాఠశాలకు బదిలీపై రావడం జరిగింది. ఈ సందర్భంగా పిఆర్టియు ఏర్గట్ల మండల కార్యవర్గం తరపున ప్రమోషన్ పొందిన సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ... మోర్తాడ్ మండలంలో పి ఆర్టియు సంఘానికి చేసిన సేవలకు గాను గుర్తింపుగా ఏర్గట్ల మండలం లో వారికి గౌరవంగా రాష్ట్ర అసోసియేట్ అధ్యక్ష పదవి బాధ్యతలు అప్పగిస్తూ పిఆర్టియు ఏర్గట్ల కార్యవర్గం శాలువా కప్పి గౌరవ సత్కారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ... మోర్తాడ్ మండలంలో విధులు నిర్వహించిన ప్రవీణ్ ఇప్పుడు ఏర్గట్ల మండలంలో చేరడం సంతోషకరం. సంఘపరంగా ఆయనతో కలిసి మరింత సమన్వయంతో ముందుకు సాగుదామని భావిస్తు సంఘ పరంగా తను చేసిన సేవలకు గుర్తింపుగా, జిల్లాశాఖ ఆధ్వర్యంలో పదవిని ఇవ్వడం జరిగిందని తెలిపారు. సందర్భంగా మగ్గిడి ప్రవీణ్ మాట్లాడుతూ... చాలా సంవత్సరాల నుండి కలగా ఉన్న ప్రమోషన్ వచ్చిన శుభ సందర్భంగా పిల్లల ఉన్నత వికాసానికి కృషి చేస్తూ వారి ఉజ్వల భవిష్యత్తుకి పాటు పడుతానని అలాగే సంఘంపరంగా గౌరవంగా ఇచ్చిన రాష్ట్ర అసోసియేట్ అధ్యక్ష బాధ్యతను పెద్దన్న పాత్ర పోషిస్తూ సమర్థంగా నిర్వర్తిస్తూ, సంఘం అభివృద్ధికి ఉపాధ్యాయుల ఐక్యతకు నడుం బిగిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గాండ్ల రాజశేఖర్ ,రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు దశెంధర్, గటాడి భాస్కర్,రాష్ట్ర ఉపాధ్యక్షులు కొత్తపల్లి రాజేందర్, జిల్లా కార్యదర్శి సాదుల గంగాధర్, మండల అసోసియేట్ అధ్యక్షులు మైసాల సుధాకర్, మండల కార్యదర్శి ఇమాముద్దీన్,తొర్తి ఉన్నత పాఠశాల ప్రైమరీ పాఠశాలల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**వాస్తవం: రామడుగు**

రామడుగు మండలంలోని కోరుటపల్లి గ్రామానికి చెందిన మేకల సుధాకర్ కుమారుడు కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ మేకల శ్రీధర్ యాక్సిడెంట్ కారణంగా పరమపదించినందున వారి కుటుంబాన్ని చొప్పదండి నియోజకవర్గం శాసన సభ్యులు మేడిపల్లి సత్యం పరామర్శించారు ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఎంపీపీ రామడుగు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జవ్వాజి హరీష్, మాజీ సర్పంచి కోల రమేష్,సైస నరసింగం,మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొమ్మరవేణి తిరుపతి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మేకల స్వామి, రామడుగు మండలం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ జవ్వాజి అజయ్, భువన్ కుమార్, లక్ష్మీ రాజ్యం,పవన్ మిల్కితదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వాల్మీకి మహర్షి జీవిత చరిత్ర అందరికి ఆదర్శం

**జయంతి వేడుకలో జిల్లా ఎస్పీ మహేష్ బి గితే**

**వాస్తవం: రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)**



ఆదికవి శ్రీ వాల్మీకి మహర్షి జీవిత చరిత్రను మనమందరం ఆదర్శంగాతీసుకోవాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గితే పిలుపునిచ్చారు. రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీస్ కార్యాలయంలో మంగళవారం శ్రీ వాల్మీకి జయంతి సందర్భంగా చిత్రపటానికి జిల్లా ఎస్పీ పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మహేష్ బి గితే మాట్లాడుతూ.... ఒక సామాన్య వ్యక్తిగా పుట్టి బోయవాణిగా జీవితం గడిపి, సప్తర్షుల బోధనలతో మహర్షిగా మారి ఆదికావ్యం రామాయణం అనే అమరగ్రంథాన్ని మనకు అందించిన మహనీయుడు వాల్మీకి మహర్షి ప్రతి ఒక్కరికి స్ఫూర్తి ప్రదాత అని అన్నారు. కృషి, నిబద్ధత ఉంటే మనుషులు ఋషులవుతారని, మహాపురుషులవుతారు దీనికి వాల్మీకి మహర్షి జీవిత చరిత్ర నిలువెత్తు నిదర్శనమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ చంద్రయ్య, సిఐ లు రవి, నాగేశ్వరరావు, ఆర్ఐ రమేష్, ఏఓ పద్మ, జిల్లా పోలీసు అధికారులు ,సిబ్బంది పాల్గొన్నారు.

# స్థానికంపై



## ఘనంగా మహర్షి వాల్మీకి జయంతి

వాస్తవం : మద్నూర్:
కామారెడ్డి జిల్లా మద్నూర్ మండల కేంద్రంలో మహర్షి వాల్మీకి జయంతి ఉత్సవం మంగళవారం ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాల్మీకి ఆలయంలో వేదమంత్రోచ్చరణలతో అభిషేకం పూజలు, హరతీ మహోత్సవం నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ చేపట్టారు. వాల్మీకి మహర్షి జీవిత చరిత్ర గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షులు కల్లుర్ అశోక్, యాజంప్ సాయిలు, నాందేవ్ మేస్త్రీ, యాదు మేస్త్రీ, రాహుల్, తులసి రాం, రాజు, సాహెబ్ రావ్, సాయిలు, లక్ష్మణ్, దేవిదాస్ తదితరులు పాల్గొన్నారు.

## గొర్లవీడు గ్రామంలో కార్డెన్ సెర్చ్



వాస్తవం:కాటారం
జయశంకర్ భూపాలపల్లి జిల్లా గొర్లవీడు గ్రామంలో భూపాలపల్లి పోలీసులు విస్తృతంగా కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. గ్రామస్తులతో సమావేశమై పోలీసులు రానున్న ఎన్నికల దృష్ట్యా ఎలాంటి గొడవలు పెట్టుకోవద్దని, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్డెన్ సెర్చ్‌లో ఎనిమిది పత్రాలు లేని ద్విచక్ర వాహనాలు సీజ్ చేయగా, రెండు గుడుంబా కేసులు నమోదయ్యాయి అని భూపాలపల్లి పోలీసులు తెలిపారు.

## ఆమనిని సన్మానించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



వాస్తవం: రామడుగు
మండలంలోని కొరటపల్లి గ్రామానికి చెందిన బందారపు తిరుపతి గౌడ్ కుమార్తె ఆమని గ్రూప్ 2 లో( ఎంపీవో )ఉద్యోగం సాధించిన సందర్భంగా యువతీ ని ఘనంగా సన్మానించిన చొప్పదండి నియోజకవర్గం శాసన సభ్యులు మేడిపల్లి సత్యం. మొదటి ప్రయత్నంలో నే సాధించిన ఆమని ఇంకా ఉన్నత ఉద్యోగం సాధించాలని ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రామడుగు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జవ్వాజి హరీష్,మాజీ సర్పంచి కోల రమేష్, మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొమ్మర వేణి తిరుపతి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ మేకల స్వామి,రామడుగు మండలం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ జవ్వాజి అజయ్, భువన్ కుమార్,లక్ష్మీరాజ్యం, పవన్ మిల్కీతదితరులు పాల్గొన్నారు.

# రహదారులపై గుంతలను పూడ్చండి

**మున్సిపల్ కమిషనర్‌కు మోతె వినతి పత్రం**



వాస్తవం:క్యాతన్‌పల్లి
క్యాతన్ పల్లి మున్సిపాలిటీలోని ప్రధాన రహదారులు, అంతర్గత వీధుల రోడ్లపై గుంతలను పూడ్చాలని మున్సిపల్ కమిషనర్‌కు మంగళవారం తెలంగాణ బలహీన వర్గాల సంక్షేమ సంఘం అధ్యక్షులు, అడ్వకేట్ రాజలింగు మోతె వినతి పత్రం అందజేశారు.క్యాతన్ పల్లి మున్సిపాలిటీ పరిధిలో ప్రధాన రహదారులు,అంతర్గత వీధుల్లో బాగా ఎక్కువగా గుంతలు ఏర్పడ్డాయని వర్షాకాలంలో ఈ గుంతల వల్ల,వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని పేర్కొన్నారు. ప్రజలు నిత్యం ప్రమాదాలకు గురవుతున్నారని ఇప్పటికే కొన్ని రోడ్లపై చిన్నా, పెద్దా, ప్రమాదాలు సంభవించాయని, గుంతల వల్ల వాహనాలు దెబ్బతినే ప్రమాదం ఉందని, స్కూల్ పిల్లలు, వృద్ధులకు నడవడం కష్టంగా మారిందని వినతిపత్రంలో పేర్కొన్నారు.వర్షం పడినపుడు నీరు నిలిచి, ప్రయాణం కష్టంగా ఉందని తెలిపారు.వినతి పత్రంలో పేర్కొన్న అంశాలపై సంబంధిత అధికారులకు ఆదేశించి, వీలైనంత త్వరగా గుంతలను పూడ్చే పనులు ప్రారంభించాలని కోరారు.కార్యక్రమంలో దాసరి స్వరాజ్యం, సప్పిడి రాజయ్య పాల్గొన్నారు.

## బీజేపీ పాలనలో

# ప్రజాస్వామ్యం ఖూనీ

**ఓటు చోరీపై సంతకాల సేకరణలో ఎమ్మెల్యే,ఎంపీ**



వాస్తవం :వర్ధన్నపేట
ఓటు చోరీకి పాల్పడిన బీజేపీ ప్రభుత్వం బీజేపీ కనుసన్నల్లో నడుస్తున్న ఈసీ తీరుపై రాహుల్ గాంధీ దేశ వ్యాప్తంగా నిరసనలు వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో ఓటు చోరీ పై సంతకాల సేకరణ కార్యక్రమం వర్ధన్నపేట టౌన్ అంబేద్కర్ సెంటర్ చౌరస్తాలో ప్రారంభించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య పాల్గొన్నారు. అనంతరం ఓటు చోరీకు వ్యతిరేకంగా సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నాగరాజు ఎంపీ డాక్టర్ కడియం కావ్య ప్రారంభించారు. ఓటు చోరీ పై బూత్ స్థాయి, మండల,డివిజన్, గ్రామ స్థాయి వరకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,నాయకులు,ప్రజా ప్రతినిధులు ఇంటింటికీ తిరిగి సంతకాలని సేకరించాలని పిలుపునిచ్చారు. అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తూ ఓటు హక్కును నిర్వీర్యం చేస్తున్న కేంద్ర ప్రభుత్వ వైఖరిని దేశవ్యాప్తంగా ప్రజలకు తెలియజేయాలని కాంగ్రెస్ పార్టీ పిలుపునిచ్చింది దేశ ఎన్నికల సంఘం బీజేపీ కనుసన్నల్లో నడుస్తూ దొంగ ఓట్లు సృష్టించి ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీస్తోందని ఆరోపిస్తూ పార్టీ సీనియర్ నేత రాహుల్ గాంధీ ప్రజలు క్షేత్రస్థాయి నుంచి దేశస్థాయి వరకు జాగ్రత్తగా ఉండాలి అని పిలుపునిచ్చారు అన్నారు.ి భారత రాజ్యాంగంలో కీలకమైన ఓటు వ్యవస్థను ధ్వంసం చేస్తూ అధికారం కోసం బీజేపీ చేస్తున్న తంతును బహిర్గతం చేయడం మా బాధ్యత. ఈ విషయాన్ని గ్రామం నుంచి దేశ స్థాయికి తీసుకెళ్లి ప్రజల్లో చైతన్యం కలిగించాలని ఎమ్మెల్యే నాగరాజు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలను బీజేపీ నాశనం చేస్తోందని అన్నారు. రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడటమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం అన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు అనేది ప్రతి పౌరుడి పవిత్ర హక్కు అని, ఆ హక్కును చోరీ చేయడం ప్రజాస్వామ్యానికి ముప్పు అని తీవ్రంగా విమర్శించారు. ప్రజల ఓటు హక్కు రక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ పోరాటం కొనసాగిస్తుందని తెలిపారు. బీజేపీ ఓటు దొంగలపై కఠిన చర్యలు తీసుకోవాలని కేంద్ర ఎన్నికల కమిషన్‌కి విజ్ఞప్తి చేస్తాం అని ఎంపీ తెలిపారు కార్యక్రమంలో వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా మండల డివిజన్ గ్రామ స్థాయి స్థానిక కాంగ్రెస్ నేతలు యూత్ కాంగ్రెస్ మహిళా కార్యకర్తలు వివిధ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## దొంగతనానికి వచ్చి పట్టుబడ్డ దొంగ



**వాస్తవం: ఎల్లారెడ్డిపేట :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో ఉదయం 8:30 సమయంలో మహిళ ఇంటిలో ఉండగా ఒకేసారి లోపలకు వెళ్లి టీవీ వాయిస్ పెద్దగా పెట్టి ముఖంపై గుడ్డ కప్పడానికి ప్రయత్నం చేయగా ఆ మహిళ కేకలు వేయగా ఇంటి ముందు ఇంటి వెనక నివాసంలో ఉంటున్న నివాసులు చూడగా కోనేటి ఎల్లయ్య అనే దొంగ వ్యక్తిపై దాడికి ప్రయత్నించాడు. అతనికి తలపై తీవ్ర గాయం అయింది.వెంటనే అతన్ని హాస్పిటల్‌కి తరలించారు. వెంటనే దొంగను అక్కడున్న యువకులు పట్టుకున్నారు. పోలీసులకు సమాచారం అందిన వెంటనే దొంగను పట్టుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు.



## రేషన్ బియ్యం పక్కదారి..
# పట్టించుకోని అధికారులు

వాస్తవం : పెద్దపల్లి ఆర్ సీ



పెద్దపల్లి జిల్లాలో రేషన్ బియ్యం దందా యథేచ్ఛగా సాగుతోంది. పేదల కడుపు నింపేందుకు ప్రభుత్వం ఇస్తున్న రేషన్ సన్న బియ్యం పక్కదారి పడుతున్నాయి. కొందరు వ్యాపారులు పేదల నుంచి ఈ బియ్యాన్ని త క్కువ ధరకు కొనుగోలు చేసి అధిక రేటుకు విక్రయిస్తు న్నారు.ప్రభుత్వం కేటాయిస్తున్న రేషన్ బియ్యంని తీసు కుంటున్న వారిలో 25 శాతం మంది బియ్యాన్ని విని యోగించడం లేదు. వాటిని వ్యాపారులకు విక్రయిస్తు న్నారు. చిరు వ్యాపారులు గ్రామాల్లో ఇంటింటా తిరుగు తూ పేదల నుంచి కిలో బియ్యాన్ని రూ.13 నుంచి రూ. 15 వరకూ కొనుగోలు చేస్తున్నారు. వారు ఈ బియ్యా న్ని మిల్లర్లకు, డిపోలకు, కిరాణా షాపులకు కేజీ రూ. 20కు అమ్ముతున్నట్టు తెలుస్తోంది.మిల్లర్లు ఇచ్చిన సొ మ్ముతోనే చిరు వ్యాపారులు గ్రామాల్లో తిరుగుతూ బి య్యం కొనుగోలు చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. దీనికోసం కిలోకు రూ.5 నుంచి రూ.10 వరకూ కమీ షన్ తీసుకుంటున్నట్లు సమాచారం.రేషన్ షాపులో పేద లకు పంపిణీ చేసే బియ్యం తూకంలో కిలో రెండు కిలో లు సైతం వినియోగదారుడు నష్టపోవాల్సి వస్తోంది. ప్ర జల దగ్గర దోపిడీ చేసి బియ్యాన్ని అధిక రేటుకు విక్ర యిస్తున్నారు.ఇంత జరుగుతున్నా పౌరసరఫరాల శాఖ, తూనికలు కొలతలు శాఖ అధికారులు పట్టించుకోవ డం లేదనే విమర్శలు ఉన్నాయి. ఇప్పటికైనా జిల్లా యం త్రాంగం దృష్టిసారించాలని ప్రజలు కోరుతున్నారు.

# సెక్టర్ అంగన్వాడి కేంద్రంలో పోషణ మాసోత్సవాలు

వాస్తవం:ఎల్లారెడ్డిపేట



ఎల్లారెడ్డిపేట మండలలో రోడ్డుపదిరే గ్రామంలో అంగ న్వాడి సెంటర్లో బాలింతల పోషక ఆహారం గురించి అంగన్వాడీలు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సూపర్ వైజర్ జి.కళావతి మాట్లాడుతూ ధాన్యాలు చిరు ధాన్యాలు గురించి వాటి యొక్క ఉపయోగం గురించి అవగాహనకల్పించారు. అలాగే ఏ సీజన్లో దొరికే పండ్లు కూరగాయలు ఆకుకూరలు ఆ సీజన్లో తినాలని తల్లుల కు వివరించారు. ఆకుకూరలు కూరగాయలు కోసిన తర్వాత కడగకుండా ముందే కడిగి కోయాలని అలాగే నూనె పదార్థాలతో వేపుడు లాంటివి చేయకుండా తక్కు వగా ఉడికించి తినాలని ఈ సీజన్లో దొరికే జామ నిమ్మ సీతాఫలం లాంటి పండ్లు అంగన్వాడీ సెంటర్లలోని బా లామృతం, గ్రుడ్లు. తప్పకుండా పిల్లలకు తినిపిం చాలని వారిలో పోషణ లోపం రాకుండా ఆరు నెలలు నిండిన పిల్లలకు తల్లిపాలతో పాటు అనుబంధాహారం మెదలు పెట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో ముగ్గురు పిల్లలకి అన్న ప్రాసన మరియు ఇద్దరు పిల్లలకి అక్షరాభ్యాసం చేయిం చడం జరిగింది. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ కళావతి అంగన్వాడీ టీచర్ సుమలత .పద్మ మరియు గర్భిణీలు, బాలింతలు హాజరయ్యారు.

# పోషకాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

**సిడిపిఓ సరిత**

వాస్తవం : జగదేవపూర్





పోషకాహారంతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని సిడిపి ఓ సరిత పేర్కొన్నారు. పోషణ మాసం ఉత్సవాలలో భా గంగా మంగళవారం జగదేవపూర్ మండలంలో దౌలా పూర్, కుకునూర్ పల్లి మండలం చిన్నకిష్టాపూర్ అంగన్ వాడీ కేంద్రాల్లో పోషణ మాస ఉత్సవాలు ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్ వాడీ కేంద్రాల ద్వారా గర్భిణి స్త్రీలకు, బాలింతలకు, పి ల్లలకు పౌష్టికాహారం అందించడం జరుగుతుందన్నా రు. ప్రతి ఏటా పోషణ మాసం ఉత్సవాలను నిర్వహిస్తూ పోషకాహారంపై అవగాహన కల్పించడం జరుగుతుంద న్నారు. పోషకాహారం తీసుకోవడం వల్ల ప్రతి ఒకరు ఆరోగ్యంగా ఉంటారని వివరించారు. కొన్ని అంగన్వాడీ కేంద్రాలలో కిచెన్ గార్డెన్ లు ఏర్పాటు చేస్తున్నామని, వీటి ద్వారా బాలింతలకు, గర్భిణిలకు, పిల్లలకు సరైన పోషకాహారం అందుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఆకుకూరలు, పప్పులు, చిరు ధాన్యాలు తీసుకోవాల న్నారు.

# గేటు వాల్‌కు మరమ్మతులు



వాస్తవం : చెన్నూర్

మున్సిపల్ 12 టి హెచ్ వార్డులోని బోర్ దగ్గర గత రెండు రోజులుగా గేట్‌వాల్ విరగడంతో 12వార్డు 13 వార్డు ప్రజల మంచినీళ్ళు లేక ఇబ్బంది పడుతున్నారు అని వెంటనే విషయంలో తెలుసుకున్న 12వార్డు కాం గ్రెస్ పార్టీ నాయకులు మంత్రి డా "వివేక్ వెంకట స్వామికి తెలపడంతో వెంటనే స్పందించి చెన్నూర్ మున్సిపల్ కమిషనర్‌కి చెప్పడంతో రిపేర్ చేయించారు. దీనికి 12వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలు మంత్రికి, కమిషనర్‌కి , చెన్నూర్ పట్టణ అధ్యక్షులు చెన్న సూర్య నారాయణకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ క్రమంలో 12 టి హెచ్ వార్డు కాంగ్రెస్ పార్టీ నా యకులు లింగంపల్లి మహేష్,జక్కుల సత్యనారాయణ, ఎండి. ముంతాజీర్, ఎండి.ఖదీర్,ఈర్ల నారాయణ పాల్గొనారు.

# ఘనంగా కొమరం భీంమ్ 85 వర్ధంతి



వాస్తవం : చెన్నూర్

జల్, జంగల్, జామిన్ అనే నినాదంతో నిజాం నిరం కుశ పాలన పట్ల అలుపెరుగనిపోరాటం చేసిన గోండు జాతి ఆదివాసీల ఆరాధ్యదైవం అయిన కొమురం భీమ్ 85వర్ధంతి సందర్భంగా చెన్నూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కొమురం భీమ్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన ఆదివాసీ గోండు జాతి వారసులు. పట్టణ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు రాష్ట్ర ప్రభుత్వం కొము రం భీమ్ చేసిన పోరాటం మా భూమి మాకే మా నీళ్లు మా అడవులు మాకే మా వద్ద మీ పెత్తనం ఏంటి అని పోడు భూముల సాగు కోసం పోరాటం చేసిన కొ మురం భీమ్ జయంతి వర్ధంతి అధికారికంగా నిర్వ హించాలని జీవో విడుదల చేయడం జరిగింది. కొ మురం భీమ్ వారసులు మాట్లాడుతూ ఈ రోజు మా జాతీ గౌరవాన్ని మా హక్కులకోసం పోరాటం చేసిన మా ఆరాధ్య దైవం అయిన మా కొమురం భీమ్‌కి అరుదైన గౌరవం ఇచ్చారు అంటూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ సర్కార్‌కి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు .

SRK
GREEN ENERGY

# పార్టీ వ్యతిరేక చర్యలు చేస్తే ఉపేక్షించేదే లేదు

**బీజేపీ జిల్లా నాయకులు పల్లె సదానందం,మచ్చగిరి రాము**



**వాస్తవం:రామగిరి**

రామగిరి మండలంలో స్థానిక ఎన్నికల సన్నాహక సమావేశం మండల అధ్యక్షుడు కొండు లక్ష్మణ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.ముఖ్య అతిథులుగా పెద్దపెల్లి జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి పల్లె సదానందం,ఉపాధ్యక్షుడు మచ్చగిరి రాము,సీనియర్ నాయకులు మట్ట శంకర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పార్టీ నాయకులు,కార్యకర్తలు పార్టీ సూచన మేరకే పని చేయాలని పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకి పాల్పడితే చర్యలు తప్పవు అన్నారు.మండలంలోని 11 ఎంపీటీసీ స్థానాలకు జడ్పిటిసి స్థానానికి కార్యకర్తల నుండి అభ్యర్థనలు స్వీకరించారు.ఈ సందర్భంగా కార్యకర్తలకి కొన్ని సూచనలు చేస్తూ రానున్నది బిజెపి ప్రభుత్వమేనని గ్రామ గ్రామాన బిజెపి చాప కింది నీరు లాగా చేరిందని ప్రజలు బీజేపీ పార్టీ అభ్యర్థులను ఆశీర్వదిస్తారని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు నమ్మడం లేదని కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజలు విరక్తి చెందారని ఈ ప్రభుత్వానికి నూకలు చెల్లె రోజు దగ్గర్లో ఉందని అన్నారు.కార్యకర్తలందరూ బీజేపీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని కలిసికట్టుగా పని చేస్తే విజయం మనదే అని వారు అన్నారు.మోడీ ప్రభుత్వం అవలంబించిన పథకాలు ఉచిత రేషన్ బియ్యం గ్రామపంచాయతీల అభివృద్ధి జీఎస్టీ రేట్లు తగ్గింపు,దేశ భద్రత లాంటి అనేక కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని మండలానికి సంబంధించిన రామగిరి కిల్లా రోప్ వే కి కూడా కేంద్రమే నిధులు కేటాయించిందని మండల ప్రజలందరికీ తెలియపరచాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు పొన్నం సదానందం,పిండి సదానందం మండల ప్రధాన కార్యదర్శులు తొట్ల రాజు,మద్దూరి సాగర్, ఉపాధ్యక్షులు నాంసాని మహేష్,పిడుగు రాజు,కార్యదర్శులు కొత్త కమలాకర్,బత్తిని శివకుమార్,పట్టణ అధ్యక్షుడు శివ, మహిళా మోర్చా నాయకురాలు రోడ్డ వరలక్ష్మి,ఓబీసీ అధ్యక్షుడు మైదం సందీప్,ఎస్సీ మోర్చా అరుణ్,తదితరులు పాల్గొన్నారు.



## రికార్డులను తనిఖీ చేసిన
# డివిజనల్ పంచాయతీ

**వాస్తవం:కాటారం**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం గంగారం గ్రామ పంచాయతీని మంగలవారం డివిజనల్ పంచాయతీ అధికారి మల్లికార్జున్ రెడ్డి తనిఖీ చేశారు.గ్రామ పంచాయతీ పరిధిలో జరుగుతున్న పారిశుధ్య పనులను పరిశీలించి, సంబంధిత సిబ్బందికి పలు సూచనలు చేశారు. అలాగే కంపోస్ట్ ఎరువు తయారీ విధానాన్ని పరిశీలించి, గ్రామ పచ్చదనానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.తరువాత పల్లెప్రగతి కార్యక్రమాలు, పంచాయతీ రికార్డులను తనిఖీ చేసి, పనుల్లో పారదర్శకత, శ్రద్ధ అవసరమని చెప్పారు. పారిశుధ్య పనులు నిరంతరంగా కొనసాగించాలని, గ్రామ ప్రజల సహకారంతో గ్రామం శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శి బీరెల్లి కర్ణాకర్‌కు ఆదేశాలు జారీ చేశారు.

# కృషి ఉంటే మహర్షులవుతారు



**వాస్తవం:రామగిరి**

కృషి ఉంటే మహర్షులవుతారు అందుకు మహర్షి వాల్మీకి జీవితం ఆదర్శం అని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు,అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావులు అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సింగరేణి రామగుండం-3,అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా ఆధ్వర్యంలో మహర్షి వాల్మీకి జయంతి వేడుకలను మంగళవారం జి.ఎం కార్యాలయ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు,అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావులు ముందుగా మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి నమస్కరించారు.అనంతరం వారు మాట్లాడుతూ కృషి ఉంటే దొంగ కూడ సంస్కరించబడి మహర్షిగా మారుతారని, అందుకు మహర్షి వాల్మీకి జీవితమే ఉదాహరణ అన్నారు. ప్రతి సంవత్సరం ఆశ్వయుజ శుక్ల పౌర్ణమి నాడు మహర్షి వాల్మీకి జయంతి జరుపుకుంటామన్నారు.మహర్షి వాల్మీకి మొదట్లో ఒక దొంగ అని,తదుపరి నారద మహర్షి ద్వారా రామమంత్రాన్ని ఉపదేశంగా పొంది మహర్షిగా మారాడని అన్నారు.సంస్కృతం భాషలో మూల రామాయణాన్ని 24000 శ్లోకాలు, ఏడు ఖండాలుగా రచించారన్నారు.వారి జీవితం నుండి మనిషి ఎలా పరివర్తన చెందాలో నేర్చుకోవాలన్నారు.కృషి ఉంటే మహర్షులవుతారు అందుకు మహర్షి వాల్మీకి జీవితం ఆదర్శం అని అన్నారు.కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు ఎం.రామచంద్రారెడ్డి,కోట రవీందర్ రెడ్డి,ఎస్వోటు జిఎంలు ఎం.రామ్మోహన్,బండి సత్య నారాయణ,విభాగాధిపతులు బి.వి.సత్యనారాయణ, బి.రాజేంద్రకుమార్, బి.సుదర్శనం,పి.రాజారెడ్డి, సి.జె. సురేఖ, ఆర్.రాజేశ్వరి,ఇతర విభాగాల అధిపతులు, అధికారులు,జి.ఎం కార్యాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## కొమరం భీమ్ 85 వర్ధంతిగా
# ఘనంగా నివాళులు



**వాస్తవం : చెన్నూర్ ఆర్సి**

జల్, జంగల్, జామిన్ అనే నినాదంతో నిజాం నిరంకుశ పాలన పట్ల అలుపెరుగని పోరాటం చేసిన గోండు జాతి ఆదివాసీల ఆరాధ్యదైవం అయిన కొమురం భీమ్ 85వర్ధంతి సందర్భంగా చెన్నూరు ఐబిలియు ఆఫీస్‌లో కొమురం భీమ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన ఆదివాసీ గోండు జాతి వారసులు పట్టణ కోటపల్లి మండల్ నాయకులు సంపత్ కురిసింగ సమ్మయ్య,కొమురం భీమ్ చేసిన పోరాటం మా భూమి మాకే మా నీళ్ల మా అడవులు మాకే మా వద్ద మీ పెత్తనం ఏంటి అని పోడు భూముల సాగు కోసం పోరాటం చేసిన కొమురం భీమ్ జయంతి వర్ధంతి అధికారికంగా నిర్వహించాలని నిన్న జీవో విడుదల చేయడం జరిగింది. కొమురం భీమ్ వారసులు మాట్లాడుతూ ఈ రోజు మా జాతి గౌరవాన్ని మా హక్కులకోసం పోరాటం చేసిన మా ఆరాధ్య దైవం అయిన మా కొమురం భీమ్‌కి అరుదైన గౌరవం ఇచ్చారు అంటూ ధన్యవాదములు తెలిపారు ఈ కార్యక్రమంలో మాసాని రమేష్ , ఎగుడా సాయి, కొట్ట రాజు,సంపత్ కోర్ల అనిల్,శ్రీకాంత్ సతీష్ పాల్గొన్నారు.

# మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ క్షమాపణ చెప్పాలి



**వాస్తవం: చందుర్తి**

మాదిగలను అవమానపర్చిన రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ బేషరతుగా క్షమాపణ చెప్పాలని ఎమ్మార్పీఎస్ చందుర్తి మండల అధ్యక్షులు తర్రె శంకర్ మాదిగ డిమాండ్ చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ సహచర మంత్రి వడ్లూరి లక్ష్మణ్ కుమార్ పై అనుచితంగా వ్యాఖ్యానించినందుకు చందుర్తి మండలం నాయకులు మండల కేంద్రంలో మంగళవారం నిరసన ప్రదర్శన నిర్వహిస్తూ భేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.మాదిగల ఆత్మగౌరవాన్నిదెబ్బతీసే విధంగా మంత్రి పొన్నం ప్రభాకర్ అడ్డూరి లక్ష్మణ్ కుమార్ పై చేసిన వాఖ్యనాలు సరికాదని, యావత్ మాదిగ జాతిని కించపరిచేలా మాట్లాడిన పొన్నం ప్రభాకర్ బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షుడు లింగంపల్లి అర్జున్ మాదిగ, అంబేద్కర్ సంఘాల డివిజన్ అధ్య క్షుడు దుమ్ము ఆనంద్, చందుర్తి మండలం కార్యవర్గ సభ్యులు లింగంపల్లి శంకర్ మాదిగ, మల్యాల లక్ష్మీరాజంమాదిగ, కొమ్ము పోశయ్య మాదిగ, గుడిసె నర్సయ్య మాదిగ, ముది గంపల్లి ప్రభాకర్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

SRK
GREEN ENERGY

## స్కూల్ బస్సును ఢీకొట్టిన బొలెరో

**తృటిలో తప్పిన పెను ప్రమాదం**



**వాస్తవం:మనోహరాబాద్:**

మనోహరాబాద్ మండలంలోని కళ్ళకల్ గ్రామ బంగారమ్మ దేవాలయం సమీపంలో సోమవారం సాయంత్రం రోడ్డు ప్రమాదం జరిగింది.వివరాల్లోకి వెళితే మేడ్చల్ సైబరేజ్ స్కూల్ బస్సు బంగారమ్మ దేవాలయం వద్ద యూటర్న్ చేస్తుండగా తూప్రాన్ వైపు నుండి అతివేగంగా వస్తున్న బొలెరో వాహనం ఒక్కసారిగా స్కూల్ బస్సును ఢీ కొట్టింది.ఈ ప్రమాదంలో బస్సులోని ముగ్గురు విద్యార్థులకు స్వల్ప గాయాలయ్యాయి.ఇది గమనించిన స్థానికులు గాయపడిన విద్యార్థులను ఆసుపత్రికి తరలించారు.విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు.

## వేములవాడ రాజన్నను దర్శించుకున్న క్రీడాకారిణి




**వాస్తవం: వేములవాడ**

దక్షిణ కాశీగా పేరుగాంచిన ప్రసిద్ధించిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామిని నిజామాబాద్ జిల్లాకి చెందిన అంతర్జాతీయ హాకీ ప్లేయర్ యేండాల సౌందర్య సోమవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సౌందర్య మాట్లాడుతూ.... 10 సంవత్సరాల తర్వాత గర్భగుడిలో స్వామివారిని దర్శించుకుని పూజలు చేయడం సంతోషంగా ఉందన్నారు. ఇండియన్ రైల్వేలో ఉద్యోగం చేస్తున్నట్లు తెలిపారు. దర్శనం చాలా బాగా జరిగిందని, స్వామి వారి దర్శన భాగ్యం కల్పించిన ఆలయ అధికారులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

## వృద్ధాశ్రమంలో మరో నలుగురు అభాగ్యులు



**వాస్తవం:గంభీరవుపేట**

గంభీరావుపేట మండల కేంద్రంలోని మా అనాధ అభాగ్యుల వృద్ధాశ్రమంలో మరో నలుగురు అనాధ అభాగ్యులకు ఆశ్రమ నిర్వాహకులు, నంది అవార్డు గ్రహిత మల్లుగారి నర్సయ్య గౌడ్ ఆశ్రయం కల్పించారు.జక్కని సత్యనారాయణ కొలనూరు అంగవైకల్యం, వేముల లక్ష్మీపతి జగిత్యాల, గాజుల లింబాద్రి, గాజుల రేణుక వృద్ధ దంపతులయినా అభాగ్యులకు వృద్ధులకు వికలాంగులకు జీవిత చరమాంకంలో సేవ చేసుకునే అదృష్టం కలిగినందుకు ఆనందంగా ఉందని నిర్వాహకులు నర్సయ్య గౌడ్ అన్నారు.

## ముత్యాల జగత్ రెడ్డి దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే

**వాస్తవం:డిండి**



డిండి మండలంలోని చెరుకు పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ముత్యాల శశిధర్ రెడ్డి తండ్రి ముత్యాల జగత్ రెడ్డి గత కొన్ని రోజుల క్రితం మరణించగా సోమవారం దశదినకర్మ సందర్భంగా ముత్యాల జగత్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి వారి కుటుంబ సభ్యులను దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పరామర్శించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి, డిండి మండల బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర్ రావు, పిఏసిస్ చైర్మన్ తుం.నాగార్జున రెడ్డి, నాయకులు కూర్మ రెడ్డి, సుమిత్ రెడ్డి, జర్పుల లక్ష్మీ తిరుపతి,యూత్ కాంగ్రెస్ నాయకులు కొర్ర రాంసింగ్ నాయక్, కిన్నెర హరికృష్ణ,ప్రజా ప్రతినిధులు,డిండి మండల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమం మరిచి ఢిల్లీకి వెళ్లడమే పనిగా పెట్టుకున్నారు

**కొత్త పింఛన్లు అన్నారు ఉన్న పింఛన్లను పీకేశారు**

**మాజీ మంత్రి హరీష్ రావు**

**వాస్తవం : అందోల్**



తెలంగాణ రాష్ట్రంలో ప్రజా సంక్షేమాన్ని మరచి ఢిల్లీకి వెళ్లడమే పనిగా పెట్టుకున్నారని మాజీ మంత్రి హరీష్ రావు ఆరోపించారు. వట్టిపల్లి మండల కేంద్రంలో అందోల్ మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అలై బలై కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే మోసం చేసే పార్టీ అని ఎన్నో వాగ్దానాలు చేసి అందులో ఒకటి నెరవేర్చక పోతున్నారన్నారు. అందులో ముఖ్యంగా వికలాంగుల పింఛన్ 6 వేలు అన్నారని ఆసరా పింఛన్ 4 వేల అన్నారని కల్యాణ లక్ష్మికి తులం బంగారం అన్నారని ప్రజలు అడగకున్న ఎన్నో వాగ్దానాలు చేసి అందరినీ మోసం చేసిన ఘనత కాంగ్రెస్ వారికే దక్కిందన్నారు. బసవేశ్వర సంగమేశ్వర ప్రాజెక్టులఊసే ఎత్తడం లేదు అన్నారు, దానిమీద త్వరలో ప్రజా ఉద్యమం ప్రారంభిస్తామన్నారు. కొత్త పింఛన్లు అన్నారు ఉన్న రెండు లక్షల పెన్షన్లను తొలగించారన్నారు . వచ్చే స్థానిక సంస్థ ఎన్నికల్లో వారికి ఓట్లు అడిగే అర్హత లేదన్నారు.అంతకుముందు అలై బలై కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ప్రెస్ అకాడమీ మాజీ చైర్మన్ అల్లం నారాయణ . జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ మంజుశ్రీ జైపాల్ రెడ్డి, మాజీ ఏఎంసి చైర్మన్ డిబి నాగభూషణం నాయకులు చాపల వెంకటేశం బీర్ల శంకర్, టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ఆరు గ్యారెంటీ పథకాల బాకీ తీర్చమనాలే

**మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**

**వాస్తవం:రామగిరి**



అధికారం కోసం ఆరు గ్యారెంటీలు,420 హామీల పేరుతో మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజలకు 22 నెలల బాకీ పడిందని,గ్యారెంటీ పథకాల బాకీ తీర్చాలని కాంగ్రెస్ నాయకులను నిలదీయాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు.బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు సోమవారం రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బాకీకార్డును గడపగడపకు అందిస్తూ అవగాహన కల్పించారు.వంద రోజుల్లో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చుతామంటూ 22నెలలైనా ఒక్క హామీ నెరవేర్చకుండా మోసం చేశారన్నారు.వృద్ధులకు వికలాంగులకు పించన్లు, మహిళలకు రూ.2500 లతో పాటు తులం బంగారం ఇలా అనేకం బాకీ పడ్డారని గుర్తు చేశారు.ఆనాడు ఎన్నికల సమయంలో ఇంటింటికి గ్యారెంటీ కార్డులు ఇస్తూ ఇవి ఉంటేనే పథకాలు వర్తిస్తామని నాయకులు ప్రచారం చేశారని,మళ్ళీ స్థానిక సంస్థల ఎన్నికల నేపధ్యంలో ఓట్ల కోసం వచ్చే కాంగ్రెస్ నాయకులను బాకీపై ప్రశ్నించాలని అన్నారు. గ్యారెంటీ కార్డులో ఉన్న పథకాలను అమలు చేయడంతో పాటు 22 నెలల బాకీని తీర్చిన తర్వాతనే ఓట్ల కోసం రావాలని నిలదీయాలని ఆయన సూచించారు.కాంగ్రెస్ మాయమాటలు వింటే మరోసారి మోసం పోయి గోసపడుతామని ఆయన ఈ సందర్భంగా ప్రజలకు వివరించారు.

## స్థానిక పోరుకు రంగం సిద్ధం

ఎంపీటీసీ ఎన్నికలకు దరఖాస్తుల స్వీకరణ



వాస్తవం: రామడుగు

రామడుగు మండలం కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాజామాజీ( ఎంపిపి) జవ్వాజి హరీష్ ఆధ్వర్యంలో మంగళవారం రోజున ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాబోయే ఎంపీటీసీ ఎన్నికలకు పోటీ చేయాలనుకునే అభ్యర్థుల నుంచి 14 ఎంపీటీసీ స్థానాలకు 60 దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ ఉపాధ్యక్షుడు వెన్న రాజ మల్లయ్య,మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొమ్మరవేణి తిరుపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి కాడే శంకర్,సింగిల్ విండో చైర్మన్ ఒంటెల మురళి కృష్ణారెడ్డి, జక్కుల బాబు లక్ష్మణ్ ,అజయ్, శీను, మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ జవ్వాజి అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## కాటారం వైటీసీ, ఏటీసీ కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్



వాస్తవం:కాటారం

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్, సబ్ కలెక్టర్, అదనపు కలెక్టర్ (ఎల్‌బీ) మంగలవారం కాటారం వైటీసీ కేంద్రాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా రానున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలలో భాగంగా ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూములు, కౌంటింగ్ సెంటర్ ఏర్పాట్లను సమీక్షించారు.ఎన్నికల నిర్వహణలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు సక్రమంగా పూర్తి చేయాలని అధికారులు సూచించారు.అనంతరం కాటారం ఏటీసీ కేంద్రాన్ని కూడా సందర్శించి, జరుగుతున్న పనుల పురోగతిని సమీక్షించారు. అక్కడి అధికారులు చేపట్టిన పనులను పరిశీలించి, వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, ఎంపీఓ తాసిల్దార్ పాల్గొన్నారు.

## ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి



వలిగొండ : వాస్తవం : మండలకేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో మంగళవారం మహర్షి వాల్మీకి జయంతి, కొమరం భీమ్‌ల వర్ధంతి సందర్భంగా వారిచిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ జలంధర్ రెడ్డి, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### ప్రణాళిక ప్రకారం వేములవాడ రాజన్న

# ఆలయ విస్తరణ పనులు పూర్తి చేయాలి

### రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ ఎం హరిత





వాస్తవం: వేములవాడ

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం విస్తరణ, అభివృద్ధి పనులు ప్రణాళిక ప్రకారం పూర్తి చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ ఎం హరిత సంబంధిత అధికారులను ఆదేశించారు.ముందుగా శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని జిల్లా కలెక్టర్ ఎం హరిత మంగళవారం దర్శించుకున్నారు. ఆలయ ప్రాంగణంలో చేపడుతున్న కట్టడాల కూల్చివేత పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం విస్తరణ, అభివృద్ధిపై ఆలయ అతిథి గృహంలో వీటీఏడీఏ, ఆలయ అధికారులు, అర్చకులు, ఆర్ అండ్ బి, రెవెన్యూ, మున్సిపల్ శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఆలయ విస్తరణ, అభివృద్ధిపై రూపొందించిన నమూనాను కలెక్టర్‌కు క్షేత్ర ఆర్కిటెక్ట్ సూర్య నారాయణ మూర్తి విపులంగా వివరించారు. ప్రస్తుతం ఉన్న భవనాల కూల్చివేత పనులు, ప్రణాళిక ప్రకారం చేపడుతున్న చర్యలపై ఆరా తీశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం హరిత మాట్లాడారు. దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి వచ్చే భక్తులకు మెరుగైన సదుపాయాలు, మౌలిక వసతులు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులకు వీటీఏడీఏ ఆద్వర్యంలో శ్రీకారం చుట్టిందని తెలిపారు. ఆలయ విస్తరణకు పెండింగ్ లో ఉన్న పనులు పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. వచ్చే మేడారం సమ్మక్క – సారలమ్మ జాతరకు ముందు వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి వచ్చే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఇబ్బందులు కలగకుండా పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ నెలలో శృంగేరి పీఠాధిపతులు రానున్న సందర్భంగా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. సాధ్యాసాధ్యాలను పరిశీలించి పనులు ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని, క్షేత్ర స్థాయిలో ఏమైనా ఇబ్బందులు ఉంటే వెంటనే యంత్రాంగం దృష్టికి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

**శ్రీ భీమేశ్వర ఆలయంలో క్షేత్ర స్థాయిలో పరిశీలన**

భీమేశ్వర ఆలయంలో భక్తుల సౌకర్యార్థం అభిషేకం, అన్న పూజ, కోడె క్యూ లైన్ లో, కౌంటర్స్, ప్రసాదం తయారీ విభాగం, నిత్య కళ్యాణము, సత్యనారాయణ వ్రతం మండపంతో పాటు పలు ప్రదేశాలను ఆలయ అధికారులు, ఇంజనీరింగ్ విభాగాల అధికారులతో కలిసి క్షేత్ర స్థాయిలో కలెక్టర్ పరిశీలించారు. ఈ సమావేశంలో ఆర్ అండ్ బి సీఈ రాజేశ్వర్ రెడ్డి, ఆలయ ఈఓ ఎల్ రమాదేవి, క్షేత్ర ఆర్కిటెక్ట్ సూర్య నారాయణ మూర్తి, ఆర్ అండ్ బి ఈఈ నరసింహ చారి, మున్సిపల్ కమిషనర్ అన్వేష్, తహసీల్దార్ విజయ ప్రకాష్ రావు, వీటీఏడీఏ సెక్రటరీ అన్వార్, ఆలయ ఇంఛార్జి స్థానాచారి నమిలికొండ ఉమేష్, ప్రధాన అర్చకులు ఈశ్వరగారి సురేష్, ఉప ప్రధాన అర్చకులు చంద్రగిరి శరత్, ఆలయ ఈ ఈ రాజేష్, అధికారులు పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిపై దాడి అమానుషం

విధులను బహిష్కరించిన న్యాయవాదులు



వాస్తవం: సిరిసిల్ల

భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయ్ పై సుప్రీంకోర్టు కె చెందిన న్యాయవాది కోర్టు హాలులో అమానుషంగా ప్రవర్తించి దాడి చేయడాన్ని రాజన్న సిరిసిల్ల జిల్లా బార్ అసోసియేషన్ తీవ్రంగా ఖండించింది.రాజన్న సిరిసిల్ల జిల్లా న్యాయవాదుల సంఘం ఈ దాడి ని నిరసిస్తూ మంగళవారం కోర్టు విధులను బహిష్కరించి భారత దేశ ప్రధాన న్యాయమూర్తి పై జరిగిన దాడిని భారత రాజ్యాంగం పై భారత దేశ ప్రజల పైన భారతావని పైన జరిగిన దాడిగా భావిస్తూ ఈ దాడిని భారత ప్రజలపై భారత రాజ్యాంగం పై జరిగిన దాడిగా ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తూ రాజన్న సిరిసిల్ల జిల్లా న్యాయవాదుల సంఘం తీర్మానించి విధులను బహిష్కరించి నిరసన ప్రదర్శన నిర్వహించారు.ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా అట్టి న్యాయవాది పై చట్టరీత్యా చర్యలు తీసుకొని కఠినంగా శిక్షించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా న్యాయవాదుల సంఘం అధ్యక్షులు జూపల్లి శ్రీనివాస్ రావు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో న్యాయవాదులు పాల్గొన్నారు.

## బిసి సంఘం నేతలు నిరసన



వలిగొండ : వాస్తవం : మండలకేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తావద్ద బిసి సంఘాల నేతలు మంగళవారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా బిసి సంగం మండల అధ్యక్షుడు సాయిని యాదగిరి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శీనన్న పిలుపుమేరకు నిరసనచేపట్టామని,బీసీలమంతా గతసంవత్సరాల నుండి పోరాటం చేసి సాధించుకున్న 42 శాతం రిజర్వేషన్లను తగ్గించాలని, రెడ్డి సంఘం నేతలు అడుగడుగునా అడ్డుకుం టున్నారన్నారు. ఈ కార్యక్రమంలో దుబ్బ దానయ్య,ఎల్లంకి మహేష్,పల్లెర్ల రామచందర్ మాదిగ, సుద్దాల సాయికు మార్, కొండూరు సత్తయ్య, రాధారపు మల్లేశం, బొడిగె నవీన్, ఆలకుంట్ల నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి



వాస్తవం : గంభీరావుపేట

గంభీరావుపేట మండల కేంద్రంలో వాల్మీకి సంఘం ఆధ్వర్యంలో మంగళవారం రోజున వాల్మీకి జయంతి వేడుకల సందర్భంగా వాల్మీకి చిత్రపటానికి పూల మాలు వేసి ఘనంగా జయంతివేడుకలునిర్వహించారు. ఈ కార్యక్రమంలోఅధ్యక్షులు మండ్ల బాలరాజు, ఉపాధ్యక్షులు మండ్ల రాములు, లక్ష్మణ్ , భాను, స్వామి, నారాయణ, పెంటయ్య, నవీన్, రవి, శ్రీనివాస్, నర్సయ్య, సాకేత్, దినేష్, ఎల్లవ్వ, రవి, శ్రీనివాస్, కిష్టయ్య, పలువురుసంఘ సభ్యులు పాల్గొన్నారు.

### హరీష్ రావును కలిసిన

## తిగుల్ బిఆర్ఎస్ నేతలు



వాస్తవం : జగదేవపూర్

తిగుల్ గ్రామ బిఆర్ఎస్ నాయకులు మంగళవారం మాజీ మంత్రి హరీష్ రావును హైదరాబాద్‌లో తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జగదేవపూర్ జెడ్పిటిసి స్థానం బీసీ మహిళకు రావడంతో, జెడ్పిటిసి అవకాశం తిగుల్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పిఏసిఎస్ డైరెక్టర్ కామల్ల భూమయ్యకు అవకాశం ఇవ్వాలని హరీష్ రావు దృష్టికి తీసుకెళ్లారు. హరీష్ రావు సానుకూలంగా స్పందిస్తూ హామీ ఇచ్చినట్లు వారు పేర్కొన్నారు. అలాగే దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి కలిశారు. కలిసిన వారిలో ఎఎంసి వైస్ చైర్మన్ సుధాకర్ రెడ్డి, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఎల్లయ్య, మాజీ ఎంపీటీసీ రామచంద్ర రెడ్డి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మల్లేశం, కిష్టయ్య, అశోక్, ఎల్లారెడ్డి, కరుణాకర్ రెడ్డి, రాంప్రసాద్ రావు, అయ్యాలం ఉన్నారు.

### హైకోర్టు ఆదేశాలతో జాయింట్ సర్వే



వాస్తవం:రామగిరి

ఓసిపి 2 విస్తరణ లో బాగంగా రామగిరి మండలం రాజాపూర్ గ్రామ శివారులో సర్వే నెంబర్ 206లో 88-20 ఎకరాల భూములను సింగరేణి యాజమాన్యం అవార్డు పాస్ చేసి భూములకు మాత్రమే నష్ట పరిహారం ఇస్తాము అని అవార్డు పాస్ చేసి ఆ సర్వే నెంబర్ లో ఉన్న 64 ఇండ్లకు నష్ట పరిహారం ఇవ్వకుండా అవార్డు పాస్ చేసి ఇండ్లు కూలగొడుతాం అని బెదిరింపులు గురిచేస్తూ గ్రామస్తులను ఇబ్బంది పెడుతున్న క్రమంలో రాజాపూర్ గ్రామస్తులు హైకోర్టుకి వెళ్ళగా కోర్టు నుండి నోటీస్ రావడంతో మంగళవారం రాజాపూర్ గ్రామానికి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (ఎస్ డి సి ) బి.రాములు,రామగిరి తహసీల్దార్ సుమన్,సింగరేణి ఏస్టేట్ అధికారి కనవేన ఐలయ్య,ఆర్ ఐ రవిశంకర్, సర్వేయర్ రాధికా జాయింట్ సర్వే చేశారు.

# పదేళ్లలో మీరు చేయలేని అభివృద్ధి మేం చేస్తున్నాం

**ప్రభుత్వాన్ని విమర్శించే హక్కుహరీష్ రావు కు లేదు**

**పిసిసి ఉపాధ్యక్షులు సంగమేశ్వర్**

వాస్తవం : అందోల్



అందోల్ నియోజకవర్గం లో వేల కోట్ల అభివృద్ధి పనులు జరుగుతున్నాయని అవి కనబడడం లేదా అని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు మ రే ల్లి సంగమేశ్వర్ అన్నారు. మంగళవారం జోగిపేటలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేక రుల సమావేశంలో మాట్లాడారు. మీరు 10 సంవత్సరాలుగా చేయలేని పనులను మా మంత్రి దామోదర్ రాజనర్సింహ 10 నెలల్లోనే చేసి చూయిస్తున్నారన్నారు. అందోల్ లో వివిధ శాఖల కింద592, 52 కోట్ల అభివృద్ధి పనులు జరుగుతున్నాయని గుర్తు చేశారు. అలై బలై పేరుతో రాజకీయం చేయడం సరికాదన్నారు. మాటిచ్చినట్లుగానే 21 వేల కోట్ల రైతు రుణమాఫీ చేశామన్నారు . పదేళ్లు అధికారంలో ఉండి ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేకపోయారు అన్నారు. ప్రస్తుతం మేము అర్హులందరికీ రేషన్ కార్డు పంపిణీ చేశామన్నారు .వట్పల్లి రోడ్లు గుంతలమయమయ్యాయాన్ని హరీష్ రావు అనడం సబబుగా లేదన్నారు.అది మీ హాయం లోనే మాకు అంట కట్టారన్నారు జోగిపేటకు పూర్వ వైభవం తెచ్చేందుకే 80 కోట్లతో మంజూరు చేయించామన్నారు ఆందో లు లో 150 పడక ఆసుపత్రి నిర్మాణం పనులు కనబడడం లేదా అన్నారు. అక్కడనే నర్సింగ్ కాలేశాల గుర్తుకు రాలేదా అన్నారు. తక్కడ పల్లె నుంచి గార్లపల్లి రోడ్డు 30 కోట్ల తో చేస్తున్నామన్నారు కంకోల్, సంగీతం, ఎల్లుపేట, నేరడి గుంట, లో పిహెచ్ సి సెంటర్ మంజూరు చేసామన్నారు, కాలేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగినట్టు కెసిఆర్ కూతురు కవిత నే చెప్పిందన్నారు, టిఆర్ఎస్ పార్టీ హయంలో గల్లి గల్లి లో బెల్ట్ షాపులు ఉన్నాయన్నారు. ఇప్పటికే మా మంత్రి దామోదర్ రాజనర్సింహ హయాంలో వేలాదిమంది నిరుపేదలు నిమ్స్ లాంటి హాస్పిటల్‌లో ఆపరేషన్లు చికిత్సలు చేసుకుంటున్నారు.అన్నారు. యూరియా పంపిణీ కేంద్ర ప్రభుత్వా నీదని వారిని విమర్శించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ అంజయ్య, జోగిపేట మార్కెట్ కమిటీ చైర్మన్ మక్త జగన్ మోహన్ రెడ్డి, మార్క్ ఫెడ్ డైరెక్టర్ ఎస్ జగన్ మోహన్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ గూడెం మల్లయ్య, వైస్ చైర్మన్ డేవిడ్, మాజీ కౌన్సిలర్లు సురేందర్ గౌడ్, డాకురి శంకర్, చందర్ ,సత్యం, నాయకులు శివ చరణ్, వినయ్ గౌడ్, డాకూరి శ్రీను ప్రదీప్ గౌడ్ సత్యం, రాజిరెడ్డి ,శివరాజ్, యాదయ్య ,ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సుప్రీమ్ కోర్టు జస్టిస్‌పై దాడి రాజ్యాంగంపై దాడి

**వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు**

**గుడిసె సదానందం**

వాస్తవం: వేములవాడ



సుప్రీం కోర్టులో కేసు విచారణ సమయంలో చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయ్ పై సోమవారం ఓ లాయర్ దయాస్ వద్దకు వెళ్లి షూ తీసి ఆయనపై విసిరేందుకు ప్రయత్నించడం రాజ్యాంగంపై దాడి అని వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం అన్నారు. సుప్రీంకోర్టు జస్టిస్ పై దాడికి ప్రయత్నించడాన్ని నిరసిస్తు మంగళవారం వేములవాడ కోర్టు ప్రధాన ద్వారం ముందు న్యాయవాదులతో నిరసన తెలిపి కోర్టు విధులను బహిష్కరించారు. ఈ సందర్భంగా గుడిసె సదానందం మాట్లాడుతూ... సుప్రీం జస్టిస్ పై దాడికి యత్నించిన లాయర్ పై జీవితకాల నిషేధం విధించాలని, భారత రాజ్యాంగ రక్షకుడైన చీఫ్ జస్టిస్ పై దాడిపట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం నిర్దాక్షిణ్యంగా వ్యవహరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కట్కం జనార్దన్, క్రీడల కార్యదర్శి మనోహర్,నాగుల సత్యనారాయణ, విద్యాసాగర్ రావు, దేవేందర్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి డీఈవో మాధవిపై వరంగల్ ఆర్జేడీ విచారణ

వాస్తవం: పెద్దపల్లి ఆర్ సీ



పెద్దపల్లి జిల్లా విద్యాధికారి మాధవిపై అవినీతి, అక్రమాలు అధికార దుర్వినియోగం విధుల నిర్లక్ష్యం తదితర ఆరోపణలపై రాష్ట్ర ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వరంగల్ ఆర్జెడి సత్యనారాయణ రెడ్డి నేడు పెద్దపల్లిలో విచారణ చేపట్టారు. ఫిర్యాదుదారుడైన అమరగాని ప్రదీప్ కుమార్ గౌడ్‌ను ఆరోపణలకు సంబంధించి ఆధారాలు సమర్పించాలని కోరగా సంబంధిత డాక్యుమెంట్స్ సమర్పించినట్లు, డిఇవో మాధవి పెద్ద ఎత్తున అవినీతి అక్రమాలకు పాల్పడిందని విధుల పట్ల నిర్లక్ష్యం వహించి, అధికార దుర్వినియోగానికి పాల్పడింది వాస్తవమేనని స్పష్టమైన ఆధారాలు సమర్పించినట్లు పేర్కొన్నారు.. డీఈ వో పరిధిలో పనిచేసే ప్రభుత్వ ఉపాధ్యాయులపై ఫిర్యాదులు చేస్తే వారిపై చర్యలు తీసుకోకుండా కాలయాపన చేస్తూ వారితో కుమ్మక్కైన విషయమై ఆర్జేడీకి వివరించినట్లు ప్రదీప్ తెలిపారు. సంవత్సరాల తరబడిగా బదిలీ లేకుండా పెద్దపల్లిలో తిష్ట వేసిన డీఈవో మాధవిని సస్పెండ్ చేసి పెద్దపల్లి విద్యాశాఖకు పట్టిన శని వదిలించాలని డిమాండ్ చేశారు.


# రోడ్డుకు మోక్షమెప్పుడో?

వాస్తవం : చిగురుమామిడి:

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నవాబుపేట పొట్లపల్లి మట్టి రోడ్డు తీవ్రంగా కొట్టుకుపోయి పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి బురద మయమవడంతో రోడ్డుపై ప్రయాణించడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని రెండు గ్రామాల పిల్లి శ్రీకాంత్, సదానందం, లింగం, పోతరవేణి ఆగయ్య,రైతులు మంగళవారం నిరసనతో ఆవేదన వ్యక్తం చేశారు.తెలంగాణలో వేములవాడ శ్రీ రాజరాజేశ్వర దేవస్థానం తరువాత అత్యంత ప్రాధాన్యత సంతరించుకున్న దేవస్థానం మరోటి సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ ప్రాంత పొట్లపల్లి శ్రీ రాజరాజేశ్వర దేవస్థానం.ఇక్కడికి ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి,రాష్ట్ర నలుమూలల నుండి నవాబుపేట గ్రామం మీదుగా అనేక మంది భక్తులు వెళ్ళి దర్శనం చేసుకుంటారు.దానితో పాటు ఈ దారి గుండా హుస్నాబాద్ సిద్దిపేట హన్మకొండ తదితర పట్టణాలకు ప్రయాణిస్తుంటారు.2023 అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో మంత్రి పొన్నం ప్రభాకర్ రోడ్డు మంజూరుకు సహకరిస్తానని హామీ కూడా ఇచ్చారు.దానితో పాటు కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుకు రోడ్డు మంజూరుకు వినతి పత్రాన్ని గ్రామస్తులు అందించారు.అయినప్పటికీ రోడ్డు మంజూరు గురించి స్పందన రాలేదు.ఇక ఈ వర్షాకాలంలో కురిసిన భారీ వర్షాలకు రోడ్డు తీవ్రంగా పాడై భారీ గుంతలు ఏర్పడ్డాయి. నిత్యం ఈ రోడ్డు గుండా పొట్లపల్లి,నవాబుపేట,కొండాపూర్ గ్రామాల రైతులు పొలాల వద్దకు వెళుతుంటారు,రాత్రి సమయంలో అయితే ప్రమాదం పొంచి ఉందని స్పష్టంగా కనబడుతుంది.ఇప్పటికైన ప్రభుత్వం స్పందించి రోడ్డు మంజూరు చేయాలని నవాబుపేట గ్రామ రైతులు కోరుతున్నారు.







## ప్రజలకు వైద్య సేవలు సక్రమంగా నిర్వహించాలి

**ఆశా డే సమావేశంలో జిల్లా వైద్యాధికారి**

వాస్తవం: చందుర్తి

రాజన్న సిరిసిల్ల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ రజిత చందుర్తి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా డే సందర్భంగా ఆశాల తో వైద్య సిబ్బందితో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఆశాల రికార్డులు పరిశీలించి ఇంటింటి సర్వే ద్వారా గర్భిణీ స్త్రీలను గుర్తించి, రిజిస్ట్రేషన్ చేయించడం, గర్భిణీ స్త్రీలను చెకప్ చేయించి ప్రభుత్వ ఆసుపత్రులలో సాధారణ ప్రసవాల కొరకు ప్రోత్సహించడం, దీర్ఘకాల వ్యాధుల బీపీ, షుగర్, క్యాన్సర్ సంబంధిత వ్యాధుల తో బాధపడే వారిని గుర్తించి నమోదు చేసుకోవడం తో పాటు చికిత్స చేయించా వలసిందిగా, (టీబి తో) దగ్గు,తెమడ రెండు వారాలకు మించి ఉన్న వారిని గుర్తించి తేమడా పరీక్షలు చేయించి చికిత్స అందించాల్సిందిగా, విష జ్వరాలతో బాధపడే వారు గుర్తించి రక్త పరీక్షలు చేయించవలసిందిగా ఆషా



దే సందర్భముగా ఆశలకు, వైద్య సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు.ప్రజలకు వైద్య సేవలను సక్రమంగా నిర్వహించాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఎస్ రజిత ఆరోగ్య అధికారులకు, సిబ్బందికి ఆదేశించారు. ఈ సమా వేశంలో జిల్లా ఆరోగ్య ప్రోగ్రాం అధికారులు డాక్టర్ అంజలినా,డాక్టర్ సంపత్ కుమార్, డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ అనిత, చందుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి,ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## కొదురుపాక వద్ద ఆకస్మిక తనిఖీలు

**పత్రాలు లేని మూడు వాహనాలు స్వాధీనం**



వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం కొదురుపాక ప్రాంతంలోని స్టేజ్ వద్ద మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రజనీ దేవి మంగళవారం సాయంత్రం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీలలో గూడ్స్ లారీలు, ట్రాన్స్‌పోర్ట్ వాహనాలను ఆపి పత్రాలు పరిశీలించారు. తనిఖీల్లో సరైన పత్రాలు లేని మూడు గూడ్స్ వాహనాలు గుర్తించగా, వాటిని బోయినపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోకి అప్పగించారు.ఈ సందర్భంగా రజనీ దేవి మాట్లాడుతూ...రోడ్లపై నిబంధనలకు లోబడి నడిచే వాహనాలకే అనుమతి ఉంటుందని, డ్రైవర్ లు అన్ని రకాల చెల్లుబాటు అయ్యే పత్రాలు – లైసెన్స్, ఫిట్‌నెస్, ఇన్సూరెన్స్, ఆర్‌సి, పన్ను రశీదులు కలిగి ఉండాలని తెలిపారు.వాహనదారులు నిబంధనలు పాటించాలనే ఉద్దేశంతో ఈ తనిఖీలు కొనసాగిస్తామని రజనీ దేవి తెలిపారు.

## జెండా ఎగురవేయటమే లక్ష్యంగా పనిచేయాలి

**మాగంటి సునీతతో పువ్వాడ అజయ్**

వాస్తవం:జూబ్లీహిల్స్: రాష్ట్ర మాజీ రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమారని జూబ్లీహిల్స్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థురాలు మాగంటి సునీత మంగళవారం మర్యాదపూర్వకంగా వారి నివాసంలో కలిశారు ఈ కార్యక్రమంలో మాగంటి సునీత తో పాటు యూసఫ్ గూడా డివిజన్ కార్పొరేటర్ రాజ్ కుమార్ పటేల్, వెంగళరావు నగర్ కార్పొరేటర్ డివిజన్ దేదీప్య విజయ్, సీతాఫల్ మండి డివిజన్ కార్పొరేటర్ సామల హేమ, అడ్డగుట్ట డివిజన్




కార్పొరేటర్ లింగాని ప్రసన్న లక్ష్మి, బుద్ధ నగర్ డివిజన్ కార్పొరేటర్ కంది శైలజలు పాల్గొన్నారు.

## పెద్దపల్లి ఎమ్మెల్యే నివాసానికి మంత్రులు

వాస్తవం: పెద్దపల్లి ఆర్ సీ

ఆదిలాబాద్ జిల్లా పర్యటన సందర్భంలో పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలం శివపల్లి గ్రామంలోని పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు నివాసానికి రాష్ట్ర పర్యాటక, ఎక్సైజ్,సాంస్కృతిక,పురావస్తు శాఖామాత్యులు జూపల్లి కృష్ణారావు,ఎస్సీ,ఎస్టీ, మైనారిటీ, వికలాంగులు, వృద్ధుల సంక్షేమ, ట్రాన్స్‌జెండర్ల సాధికారత శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చేరుకున్నారు.మంత్రులకు ఎమ్మెల్యే విజయరమణ రావు ఘన స్వాగతం పలి



కారు.అనంతరం పెద్దపల్లి నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాల గురించి,స్థానిక సంస్థల ఎన్నికలపై పలు అంశాలపై మంత్రులతో ఎమ్మెల్యే విజయరమణ రావు చర్చించారు.


# పట్టపగలు నరకయాతన
# అర్ధరాత్రి అదే యాతన

**మిన్నంటుతున్న ట్రాఫిక్ సమస్యలు**
**చోద్యం చూస్తున్న అధికార యంత్రాంగం**
**వాహనాల ఫోటోలపై ఉన్న శ్రద్ధ**
**ట్రాఫిక్ నియంత్రణపై లేదా?**

**వాస్తవం: రాజేంద్రనగర్**



రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని అరాం ఘర్ చౌరస్తా ట్రాఫిక్ సమస్యలతో రికార్డును బ్రేక్ చేస్తోంది. ఈ ప్రాంతంలో పట్టపగలే కాదు అర్ధరాత్రి కూడా వేల సంఖ్యలో వాహనాలు బారులు తీరడంతో వాహనదారుల ఇక్కట్లు వర్ణనాతీతం. సోమవారం అర్ధ రాత్రి 12 గంటల సమయంలో కూడా శివరాంపల్లి నుండి, పీవీ ఎక్స్ప్రెస్ వే నుండి వచ్చే వాహనాలు కొన్ని వందల సంఖ్యలో బారులు తీరిన దృశ్యాలు కనిపించాయి. చౌరస్తా వద్ద రెడ్ సిగ్నల్ సమయం నిమిషాలలో గ్రీన్ సిగ్నల్ నిడివి సెకన్ లలో ఉండడంతో వాహనాల రద్దీ విపరీతంగా పెరిగిపోతుంది. రెడ్ సిగ్నల్ సమయంలో మహేంద్ర షో రూమ్ వద్ద వాహనాలు ఒక్క సారిగా నిలిచిపోవడంతో అండర్పాస్ నుండి కాటేదాన్ వెళ్లే వాహనాలు సాఫీగా వెళ్లలేకపోతున్నాయి. ఈ కారణంతో నిత్యం శివరాంపల్లి చౌరస్తా వరకు ఏర్పడుతున్న ట్రాఫిక్ రద్దీ. ఈ ట్రాఫిక్ సమస్యలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వాహనదారులు వాపోతున్నారు. అంతేకాకుండా మంగళవారం ఉదయం కాటేదాన్ నుండి ఆరాంఘర్ వెళ్లే మార్గంలో తీవ్ర ట్రాఫిక్ రద్దీతో రహదారులు దర్శనమిచ్చాయి. రైల్వే బ్రిడ్జి నుండి స్పోర్ట్స్ కాంప్లెక్స్ వరకు విపరీతమైన ట్రాఫిక్ రద్దీ నిత్య కృత్యమైపోయిందని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాత్రి పడ్డ భారీ వర్షానికి రైల్వే బ్రిడ్జి కింద ఇసుక మేటలు పేరుకుపోవడంతో వాహనాలు నెమ్మదిగా వెళుతున్నాయి. రోడ్లను శుభ్రం చేయాల్సిన బల్దియా సిబ్బంది నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుందని వాహనదారులు ఆరోపిస్తున్నారు. నిత్యం మిన్నంటుతున్న ట్రాఫిక్ సమస్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది చాలాన్ల కోసం వాహనాల ఫోటోలకు ఇస్తున్న ప్రాధాన్యం ట్రాఫిక్ నియంత్రణకు కూడా ఇస్తే బాగుంటుందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికైనా చోద్యం చూస్తున్న అధికార యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించకుండా ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.





## పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**వాస్తవం:రామగిరి**

పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్.రామగిరి మండలం పన్నూరు గ్రామంలో సల్పల కనకమ్మ,చిందం శారదలు ఇటీవల మరణించగ వారి చిత్రపటాలకు పూలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబాలను పరామర్శించారు. అనంతరం కమాన్ పూర్ మండలం పెంచికల్ పేట్ గ్రామంలో రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ బైరి అంజయ్య గౌడ్, వంగల రాజేందర్ ను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని వారి కుటుంబాలను పరామర్శించారు.

## ఢిల్లీలో జరిగే జాతీయ న్యాయ విజ్ఞాన సదస్సుకు ఎంపిక

**జిల్లా న్యాయ సేవాధికర సంస్థ కార్యదర్శి రాధిక జైస్వాల్**

**వాస్తవం: సిరిసిల్ల**



జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నవంబర్ 8, 9 తేదీల్లో న్యూ ఢిల్లీ లో నిర్వహించబడనున్న న్యాయ సహాయ డెలివరీ మెకానిజాన్ని బలోపేతం చేయడం అంశంపై జాతీయ సదస్సులో పాల్గొనుటకు రాజన్న సిరిసిల్ల జిల్లా నుంచి ఇద్దరు న్యాయవాదులు ఎంపిక కావడం జరిగిందని జిల్లా న్యాయ సేవాధికర సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి రాధిక జైస్వాల్ మంగళవారం తెలిపారు.. ఈ సందర్భంగా రాధిక జైస్వాల్ మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ, హైదరాబాద్ గారి ఆదేశాల మేరకు రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టం, ప్యానల్ అడ్వకేట్స్, పారాలీగల్ వాలంటీర్ల నుంచి ఇద్దరు చొప్పున ప్రతినిధుల పేర్లు కోరడం జరిగిందని, జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి.నీరజ సూచనతో మన జిల్లా నుంచి కూడా ప్రతి విభాగంలో ఇద్దరి పేర్లు, వారి పనితీరును పంపించడం జరిగిందని, అందులో ఇ జ్యోతి, (అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్), ఆర్.అరుణ (ప్యానెల్ అడ్వకేట్) ఎంపిక కావడం జరిగిందని రాధిక జైస్వాల్ తెలిపారు. ఈ సందర్భంగా ఎంపికైన న్యాయవాదులు మంగళవారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి.నీరజని మర్యాదపూర్వకంగా కలిశారు..

# దళితుల ఓట్లతో గెలిచి దళితుల పట్ల అవహేళన మాటలా ?

**మంత్రి పొన్నం ప్రభాకర్**

**దళిత జాతికి క్షమాపణ చెప్పాలని డిమాండ్**

**చిగురుమామిడిలో పొన్నం దిష్టి బొమ్మ దహనం**



**వాస్తవం : చిగురుమామిడి:**

మంత్రి అడ్లూరిని దూషించినందుకు క్షమాపణ చెప్పాలని ఎంఆర్ పిఎస్ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం చిగురుమామిడి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ దిష్టి బొమ్మ దహనం చేశారు.ఈ మధ్య కాలంలో హైదారాబాద్ లో జరిగిన కాంగ్రెస్ సమావేశంలో ఉద్దేశపూర్వకంగానే దళిత మంత్రి అయిన అడ్లూరి లక్ష్మణ్ ని దున్నపోతు అనే పదజాలంతో సహచర మంత్రి పట్ల అవహేళనగా మాట్లాడడంతో మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రవర్తన,మాట తీరు దళితుల పట్ల ఉన్న అసహనం రోజు రోజుకి బయట పడుతుందన్నారు.దళితుల పట్ల కనీస గౌరవం కూడా పొన్నంకు లేదని విమర్శించారు.మంత్రి అడ్లూరిని దోషించిన పొన్నం బేషరతుగా దళిత జాతికి క్షమాపణ చెప్పాలన్నారు.అది ఒక్క మంత్రిని మాత్రమే కాదు యావత్ దళిత జాతిని దూశించినట్టుగా భావిస్తున్నాన్నారు.గౌరవ ప్రదమైన పదవిలో ఉంటూ దళితులు అంటే ఇంత చిన్నచుపు చూస్తున్న మంత్రి పొన్నం క్షమాపణ చెప్పకుంటే మంత్రి కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు.రాజకీయ భిక్ష పెట్టింది దళితులే అని ఆనాడు దళితుల ఇండ్లలోకి వచ్చి ఓట్లు అడుకున్న మంత్రి ఈ రోజు అధికారం రాగానే దున్నపోతులు అనడం సిగ్గుచేటని దుయ్యబట్టారు.ఈ రోజుల్లో కాంగ్రెస్ లో దళితులకు గౌరవం లేదని,దళితులను కేవలం ఓటు బ్యాంక్ గా మాత్రమే చూస్తున్నారని,సంక్షేమ పథకాల్లో దళితులకు న్యాయం జరగడం లేదన్నారు.మంత్రి ఇలాఖలో దళితులకు తగిన గౌరవం స్థానం లేదని పొన్నం ఒక దళిత వ్యతిరేకి అని కులం కుళ్ళుతో రాజకీయాలు చేస్తారని అన్నారు. అందుకే మంగళవారం రాష్ట్ర వ్యాప్తంగా పొన్నం దిష్టి బొమ్మలను దహనం చేస్తున్నామన్నారు.మంత్రి అడ్లూరికి క్షమాపణ చెప్పకుంటే ఉద్యమతీవ్రత పెంచుతామని, దాంతో వచ్చే పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని రాబోయే స్థానిక ఎన్నికలలో దళితులు కాంగ్రెస్‌కి పొన్నంకి తగిన బుద్ధి చెప్తామన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక దళితులకు ఒరిగిందేమీ లేదని దళితులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో ఎంఆర్ పిఎస్ రాష్ట్ర కోహ ఆర్డినేటర్ ఇంజం వెంకటస్వామి,జిల్లా నాయకుడు మారిపెల్లి శ్రీను,ఉపాధ్యక్షుడు జిల్లాల రమేష్,జిల్లా కార్యదర్శి ఏడేల్లి సంపత్, ప్రచార కార్యదర్శి కాత మల్లయ్య,మండల నాయకుడు బోయిని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్లను అడ్డు కోవద్దు

## బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గీకురు రవీందర్



**వాస్తవం : చిగురుమామిడి:**

తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కేటాయించడాన్ని అగ్ర కులస్తులు హైకోర్టులో అడ్డుకోవడం సరైంది కాదని మాజీ జెడ్పి ఫ్లోర్ లీడర్,బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపా ధ్యక్షుడు గీకురు రవీందర్ అన్నారు.హైకోర్టులో రిజర్వే షన్లకు వ్యతిరేకంగా వేసిన పిటిషన్‌ను వెంటనే ఉపసం హరించుకోవాలని డిమాండ్ చేశారు.బీసీ రిజర్వేషన్లను హైకోర్టులో అడ్డుకోవడాన్ని నిరసిస్తూ చిగురుమామిడి మండల కేంద్రంలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా గీకురు రవీందర్ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం వచ్చి 80 ఏళ్ళు గడుస్తున్నప్పటికీ కూడా బడుగు బలహీన వర్గాలైన వెనుకబడిన కులాలు అభి వృద్ధి చెందలేదన్నారు.జనాభా దామాషా పద్ధతిలో రాష్ట్రంలో 56% ఉన్న బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించడంలో అగ్రకులాలకు ఉన్న అభ్యంతరం ఏమిటో తెలుపాలన్నారు.అగ్రకులాలు జనాభా కంటే ఎక్కువ ఇడ బ్ల్యూఎస్ 10 శాతం రిజర్వేషన్ అనుభవిస్తున్నారన్నారు. కేంద్రంలో ఇడబ్ల్యూఎస్ రిజర్వేషన్ అమలు చేసేటప్పుడు బీసీ నేతలు ఎవ్వరు కూడా అడ్డుకోలేదన్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. బిసి రిజర్వేషన్లను అడ్డుకోవ డంలో కుట్ర చేస్తున్న పార్టీలు నాయకులు ఎవరైనా గాని వారిని బిసి సభ్య సమాజం క్షమించబోదన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు శ్రీ రామోజు రాజ్ కుమార్,వర్కింగ్ ప్రెసిడెంట్ బుర్ర శ్రీని వాస్ గౌడ్,జిల్లా ఉపాధ్యక్షుడు తాళ్లపల్లి తిరుపతి గౌడ్, జిల్లా కార్యదర్శి చెల్పూరి విష్ణుమాచారి,మండల సోషల్ మీడియా ఇంచార్జ్ గుజ్జుల రాజు,మండల యూత్ అధ్య క్షుడు గుడిసె మల్లికార్జున్,ప్రధాన కార్యదర్శి గంగుల లింగయ్య, ఆయా గ్రామ శాఖల అధ్యక్షులు సిరవేణి సంపత్, పెసరి శ్రీనివాస్,కందుకూరి శ్రీనివాస్,బరిగెల సదానందం,పెసరి మొగిలి,మండల నాయకులు పెసరి శ్రీనివాస్, కూరెళ్ళ కిషోర్,అనువోజు బాలకృష్ణమాచారి, చొప్పదండి సాయి,జెట్టి లక్ష్మయ్య,రాజేశం,పాలే ఎల్లయ్య,మల్లం అనంత రాములు,కాశవేణి బాలయ్య,కోనేటి నారాయణ,సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## టిఎల్ ఎం మేళాలో రాష్ట్ర స్థాయికి సనుగుల పాఠశాల ఎంపిక



**వాస్తవం: చందుర్తి**

రాజన్న సిరిసిల్ల జిల్లా స్థాయి టిఎల్ఎం మేళాలో భాగంగా సిరిసిల్ల పట్టణంలోని గీత నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సిరిసిల్ల లో మంగళవారం నిర్వహించిన టిఎల్ఎం మేళా లో చందుర్తి మండలం సనుగుల గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు ఆంగ్ల భాష టి ఎల్ ఎం లో జిల్లా స్థాయిలో ద్వితీయ బహుమతి ఉపాధ్యాయురాలు సిహెచ్ హరిష్మా ని ఎన్నికచేసి రాష్ట్ర స్థాయి పోటీలకు పంపించారని సంతోషం తెలుపుతూ సనుగుల గ్రామ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కటుకూరి ముఖేష్ మంగళవారం అభినందించారు. ఈ కార్యక్రమంలో జిలా అధికారులు డిఈఓ వినోద్ డిప్యూటి డిఈఓ లక్ష్మీరాజం ఉపాధ్యాయులు కోరెపు శ్రీనివాస్, గడప రఘుపతిరావు, కాపిల్ల నరేష్, కుమార స్వామి, ఆకుల రజిత, అన్నాడి రజిత ఉన్నారు.

## ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన కార్పొరేటర్ సీ.ఎన్. రెడ్డి



**వాస్తవం : జూబ్లీహిల్స్**

ఎప్పటినుంచో మైనారిటీ నాయకులు కోరిన స్మశాన వాటికకు స్థలాన్ని కేటాయించినందుకు( జూబ్లీహిల్స్ నియోజకవర్గం లోని రహమత్ నగర్ డివిజన్, షేక్పేట్ డివిజన్,ఎర్ర గడ్డ డివిజన్ ) కృతజ్ఞతగా రహమత్ నగర్ కార్పొరేటర్ సిఎన్ రెడ్డి సమక్షంలో మంగళవారం శ్రీరామ్ నగర్ చౌరస్తా లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి చిత్రపటానికి మైనారిటీ నాయకులు పాలాభిషేకం చేశారు.




# అంగరంగ వైభవంగా శ్రీ వెంకటేశ్వర స్వామి రథోత్సవం

**పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,మాజీ మంత్రి కేటీఆర్**

**వాస్తవం: సిరిసిల్ల**

సిరిసిల్ల పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి రథోత్సవం మంగళవారం సాయంత్రం అంగరంగ వైభవంగా నిర్వహించారు. బతుకమ్మ, దసరా పండుగల తర్వాత వచ్చే పౌర్ణమి సందర్భంగా శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు, రథోత్సవ కార్యక్రమం నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతుంది. సిరిసిల్ల పట్టణ తో పాటు పరిసర ప్రాంతాల నుండి తరలివచ్చిన భక్తులు రథోత్సవాన్ని తిలకించి భక్తి తన్మయత్వం పొందారు. రథోత్సవంలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొని స్వామిని దర్శించుకుని మొక్కులు సమర్పించారు. రాష్ట్ర మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు పాల్గొని స్వామిని దర్శించు



కుని మొక్కులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో రాజకీయపక్ష నాయకులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. శ్రీ వెంకటేశ్వర స్వామి రథోత్సవ కార్యక్రమానికి పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు.

# పెద్దపల్లి వాసి పల్లె శాంతిరాజుకు అరుదైన గౌరవం

**వాస్తవం:పెద్దపల్లి**

వరల్డ్ టీచర్స్ డే సందర్భంగా ఆల్ ఇండియా క్రిస్టియన్ ఫెడరేషన్ (ఏఐసీఎఫ్) ఆధ్వర్యంలో హైదరాబాద్, లక్డికాపూల్,రవీంద్రభారతిలో మంగళవారం నిర్వహించిన అవార్డ్స్ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లాకు చెందిన పల్లె శాంతిరాజును గద్దపాటి విజయరాజు (ఫౌండర్ అండ్ ప్రెసిడెంట్ ఆల్ ఇండియా క్రిస్టియన్ ఫెడరేషన్), శాలువాతో సత్కరించి,మెమోటోను అందించారు.ఈ సందర్భంగా గద్దపాటి విజయరాజు మాట్లాడుతూ పల్లె శాంతి రాజు బైబిల్ పాఠాలను తన పుస్తక రచనల ద్వారా మాత్రమే కాకుండా సామజిక కార్యక్రమాలతో (23 సార్లు రక్త దానం చేయడం).. సమాజానికీ గొప్ప సందేశాలను బోధించడం గొప్ప విషయమని గద్దపాటి విజయరాజు అన్నారు.క్రైస్తవ సమాజం జాతీయ గీతాన్ని ఆలపించారు.ఈ కర్యాక్రమంలో దీపక్ జాన్ (తెలంగాణ క్రిస్టియన్



మైనార్టీ ఫైనాన్సు చైర్మన్),శంకర్ లూకా (తెలంగాణ క్రిస్టియన్ మైనార్టీ వైస్ చైర్మన్),వై.ఎస్.విమలా రెడ్డి, క్రైస్తవ సమాజానికీ చెందిన ప్రముకులు,టీచర్స్ పాల్గొన్నారు.

## మాదిగల అలయ్ బలయ్‌కి

# దుండిగల్ సి.ఐకి ఆహ్వానం



**వాస్తవం ఆర్ సి: కుత్బుల్లాపూర్**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లో ప్రతి సంవత్సరం లాగానే అక్టోబర్ 12 న మాదిగల అలయ్ బలయ్ ఘనంగా నిర్వహిస్తున్నాము అలాగే ఈ రోజు దుండిగల్ పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్‌కు మాదిగల "అలయ్ బలయ్" కార్యక్రమానికి ఆహ్వానం అందజేసినట్లు మహా ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ముత్యపాగ నర్సింగ్ రావు మాదిగ తెలిపారు.ఈ సందర్భంగా ఆయనతో పాటు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు ముత్యపాగ శ్రీశైలం మాదిగ కూడా పాల్గొన్నారు. మాదిగల ఐక్యత, ఆత్మగౌరవం, సామాజిక సమానత్వం కోసం ప్రతి సంవత్సరం నిర్వహించే "మాదిగల అలయ్ బలయ్" వేడుకలో అన్ని వర్గాల ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొని సామాజిక సమరసతను బలోపేతం చేయాలని వారు పిలుపునిచ్చారు.మహా ఎంఆర్‌పీఎస్ నాయకులు మాట్లాడుతూ, "మాదిగ సమాజ అభివృద్ధి కోసం పోరాటం చేస్తున్న ప్రతి ఒక్కరూ ఈ వేడుకకు రావాలని, ఇది కేవలం సాంస్కృతిక వేడుక మాత్రమే కాక, సమాజ ఐక్యతకు ప్రతీక" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఎంఆర్‌పీఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# మున్నూరుకాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా మోహన్ పటేల్

**వాస్తవం:పెద్దపల్లి**

మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ధర్మారం మండలం బుచ్చయ్యపల్లి గ్రామానికి చెందిన ఇమ్మిడిశెట్టి మోహన్ పటేల్ ను నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షులు వనమాల ప్రవీణ్ కుమార్, రాష్ట్ర కన్వీనర్ చింతపండు మహేందర్ పటేల్ తెలిపారు.హైదరాబాద్‌లో మున్నూరు కాపు సంఘం రాష్ట్ర కార్యాలయం,మున్నూరు కాపు యువత రాష్ట్ర అధ్యక్షులు బండి సంజీవ్ అధ్యక్షతన పెద్దపల్లి జిల్లా స్థాయి మున్నూరు కాపు సమావేశం మంగళవారం నిర్వహించారు.ఈమేరకు మోహన్ పటేల్‌కు నియామక పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా మున్నూరు కాపు సంఘం నాయకులు,రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.కాగా తన నియామకానికి సహకరించిన రాష్ట్ర,జిల్లా నాయకులకు మోహన్ పటేల్ కృతజ్ఞతలు తెలిపారు.రాష్ట్ర వ్యాప్తంగా మున్నూరు కాపు సంఘం బలోపేతానికి తన వంతుగా కృషి చేస్తానని పేర్కొన్నారు.

## శంకరపట్నంలో

# వాహనాల తనిఖీలు




**శంకరపట్నం : వాస్తవం :** శంకరపట్నం మండలం కేశవపట్నంలో మంగళవారం హుజురాబాద్ గ్రామీణ సీఐ పులి వెంకట్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా నెంబర్ ప్లేట్ లేకుండా తిరుగుతున్న 22 వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు సీఐ తెలిపారు. సీఐ పులి వెంకట్ మాట్లాడుతూ రోడ్డు భద్రత అందరి బాధ్యత అని, హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని వాహనదారులకు సూచించారు. అలాగే మద్యం సేవించి వాహనాలు నడపరాదని, ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కేశవపట్నం ఎస్సై కట్కూరి శేఖర్ రెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




# ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

**వాస్తవం: వేములవాడ**

వేములవాడ మండలం అగ్రహారంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో మంగళవారం 2022-2025 విద్యసంవత్సరము లో ఉత్తీర్ణులైన విద్యార్థిని విద్యార్థులకు డిగ్రీలను ప్రదానంచేస్తూ గ్రాడ్యుయేషన్ డే ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ పి ప్రభాకర చారి అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా సిరిసిల్ల సెస్ డిప్యూటీ ఇంజనీర్ రామ సుబ్బారెడ్డి, ఏ డి ఈ ఎస్.రమేష్ హాజరయ్యారు, విద్యార్థులను అభినందిస్తూ విద్యార్థులు ఇష్టపడి చదివితే ఉన్నత స్థితిలో రాణిస్తారని, ర్యాంకుల పట్ల ద్రుష్టిపెడుతూ, విషయపరిజ్ఞానాన్ని సంపాదించి భవిష్యత్తులో ఉన్నత స్థితిలోకి రావాలని తెలిపారు. భాగ్యనగర్ ప్రభాకర్ స్మారక ప్రతిభ అవార్డు విశ్రాంత ప్రిన్సిపాల్ డాక్టర్ బిరాజగోపాల్ ఈ కళాశాలలో ఉత్తీర్ణులైన విద్యార్థిని విద్యుర్తులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ తన దివంగత తండ్రి భాగ్యనగర్ ప్రభాకర్ రిటైర్డ్ ఎంఈఓ, పెద్దపల్లి జ్ఞాపకార్థం కళాశాలలో "భాగ్యనగర్ ప్రభాకర్ స్మారక ప్రతిభ అవార్డు" ను ప్రారంభిస్తున్నట్లు తెలియజేశారు. విద్యార్థి కుమారి తిరునహరి సాయి సంహిత ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ విభాగమం విద్యార్థి ఉత్తమ ప్రతిభ కనబరిచిన కళాశాలలో ప్రథమ స్థానములో





ఉత్తిర్నత సాదించినందున రూ.10,000 భాహుమతి ప్రదానం చేయనున్నట్లు తెలుపుతూ విద్యార్థినికి చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమములో శాఖాధిపతులు మాణిక్యం, రవీందర్, శంకరయ్య, విష్ణుకుమార్, శరణ్య, అస్మబుస్ర, కార్యాలయ పర్యవేక్షణ అధికారి మంజుల, ఉపన్యాసకులు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

### విద్యుత్ అధికారుల

# పొలంబాట



**శంకరపట్నం : వాస్తవం :** వ్యవసాయ క్షేత్రాలకు విద్యుత్ సరఫరా చేసే క్రమంలో ఏమైనా సమస్యలు తలెత్తితే తమ దృష్టికి తీసుకురావాలని విద్యుత్ శాఖ తాడికల్ సెక్షన్ ఏ.ఏ.ఈ. రావుల సంపత్ రెడ్డి సూచించారు. విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం శంకరపట్నం మండలం వంకాయ గూడెంలో పొలం బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యుత్ ప్రమాదాల నివారణ గురించి రైతులకు అవగాహన కల్పించారు. సంపత్ రెడ్డి మాట్లాడుతూ విద్యుత్ సమస్య వచ్చినప్పుడు సొంతంగా మరమ్మతులు చేయొద్దన్నారు. ఏదైనా మరమ్మతులు ఉంటే విద్యుత్ శాఖ జూనియర్ లైన్మెన్, లైన్మెన్, ఏ ఈ కి గాని, విద్యుత్ సబ్ స్టేషన్ కు తెలియజేయాలని ఏఈ సంపత్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

# యువతి మిస్సింగ్... కేసు నమోదు

**వాస్తవం :మాడుగుల**

మండల పరిధిలోని కలకొండ గ్రామానికి చెందిన తాండ్ర చెన్నమ్మ ఇద్దరు కూతుర్లు ఒక కొడుకు ఉన్నాడు. ఆమె చిన్న కూతురు తాండ్ర పుష్ప, వయసు:25 సంవత్సరాలు, హనుమకొండలోని డిగ్రీ ఫైనల్ ఇయర్, చెవిటి మూగ, కాలేజ్ చదువుతుంది. ఆమె అదే కాలేజీలో చదువుతూ హాస్టల్లో కూడా అందులోనే ఉంటుంది ఆమె కూతురు గాత నాలుగు నెలల క్రితం కలకొండలోని వాళ్ళ ఇంటికి వచ్చింది తిరిగి కాలేజీకి పోతానని తేదీ 09.09.2025 రోజు ఉదయం హనుమకొండకు వెళ్తున్నాను అని చెప్పి బయలు దేరింది ఆమెకు చెవుడు మూగ ఏమీ చెప్పాలన్న సైగల ద్వారా రాసి తెలియపరు స్తుంది ఆమెకు సెల్ ఫోన్ నెంబర్ 8790332886 గల రెడ్మీ ఫోన్ ఉన్నది అప్పటినుండి వాళ్లకు ఎలాంటి ఫోన్ చేయలేదు ఫోన్ కి ఫోన్ చేసిన అది కలవడం లేదు ఆమె కూతురు సమాచారం గురించి చెవిటి మూగ హాస్టల్ వార్డెన్ కు అడగగా ఆమె హాస్టల్ కు రాలేదు అని చెప్పినది అదే సమయం నుండి అదే కాలేజీలో చదువుతున్న సంపత్ కుమార్ (చెవిటి మూగ) అతను కూడా అనిపించడం లేదు అని వార్డెన్ తెలియపరిచింది అతనిపై వాళ్లకు అనుమానం ఉన్నది ఆమె కూతురు ఎరుపుగా వుండి గుండ్రటి ముఖం, చెవిటి మూగ, బయటకు వెళ్ళిన పుడు గ్రీన్ కలర్ చుడిదార్ ధరించినది. ఆమె ఎత్తు 5 అడుగుల ఒక



అంగుళం ఉన్నది కూతురు గురించి బంధువులను తెలిసినవారిని అడిగిన ఎటువంటి సమాచారం లభించలేదు. ఇట్టి విషయం పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని మాడుగుల సిఐ వేణుగోపాల్ రావు తెలిపారు.

### ఖర్గేను పరామర్శించిన

# మంత్రి శ్రీధర్ బాబు

### త్వరగా కోలుకోవాలని ఆకాంక్ష



**బెంగళూరు:** అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ) అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మంగళవారం బెంగళూరులో పరామర్శించారు. ఇటీవల పేస్‌మేకర్ ఇంప్లాంటేషన్ చికిత్స అనంతరం విశ్రాంతి తీసుకుంటున్న ఆయనను కలిసి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో మళ్లీ ప్రజా సేవలో చురుగ్గా పాల్గొనాలని, పూర్తి ఉత్సాహంతో పార్టీ కార్యకలాపాలను పర్యవేక్షించాలని ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు ఆకాంక్షించారు. కాంగ్రెస్ పార్టీకి, దేశానికి ఆయన మార్గదర్శకత్వం అత్యంత అవసరమన్నారు.

# డిజిటల్ వ్యవసాయంలో అగ్రగామిగా తెలంగాణ

### మంత్రి శ్రీధర్ బాబు భేటీ

వాస్తవం:హైదరాబాద్: డిజిటల్ వ్యవసాయంలో తెలంగాణను అగ్రగామిగా నిలపాలన్నదే సంకల్పమని, ఆ దిశగా తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. పెట్టుబడి వ్య యం, రసాయనాల వినియోగాన్ని తగ్గించి, వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చా లన్నదే తమ సంకల్పమని వివరించారు. సాగులో నూతన ఆలోచనలతో ముందు కొచ్చే ఆవిష్కర్తలను అన్ని రకాలుగా ప్రోత్సహిస్తామన్నారు. కృత్రిమ మేథ(ఏఐ), ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్(ఐవోటీ) లాంటి కటింగ్ ఎడ్జ్ టెక్నాలజీస్ ను రాష్ట్రంలోని చిన్న, సన్నకారు రైతులకు ఎలా అనుసంధానం చేయాలనే అంశంపై మంగళ వారం సచివాలయంలో జర్మనీకి చెందిన ప్రముఖ పరిశోధన సంస్థ 'ఫ్రాన్‌హోఫర్ హెచ్‌హెచ్ఐ' ప్రతినిధుల బృందంతో ఆయన ప్రత్యేకంగా సమావేశమయ్యారు. 'తెలంగాణ ఆర్థిక వ్యవస్థ ప్రధానంగా వ్యవసాయ రంగంపై ఆధారపడి ఉంది. రాష్ట్ర జనాభాలో సుమారు 55 శాతం మందికి జీవనోపాధి కల్పిస్తోంది. రాష్ట్ర స్థూల దేశీయోత్పత్తి పెరుగుదలకు తన చేయూతను అందిస్తోంది. మరోవైపు కటింగ్ ఎడ్జ్ టెక్నాలజీస్ కు రాష్ట్రం గ్లోబల్ హబ్ గా మారింది. ఇలాంటి తరు ణంలో డిజిటల్ వ్యవసాయంలో తెలంగాణను ఆదర్శంగా నిలపాలని సంకల్పిం చాం' అని ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు వివరించారు. 'రోజురోజుకూ వ్యవసాయంలో పెట్టుబడి వ్యయం పెరుగుతోంది. పైగా... సాగులో పురుగు మందుల వినియోగం పెరిగి పర్యావరణానికి ఎంతో హానీ జరుగుతోంది. ఇలాంటి తరుణంలో పెట్టుబడి వ్యయం, పురుగు మందుల వినియోగాన్ని తగ్గించాలంటే కటింగ్ ఎడ్జ్ టెక్నాలజీస్ ను వ్యవసాయానికి అనుసంధానించాల్సిన అవసరం ఉంది. అందుకు అనుగుణంగానే మా ప్రభుత్వం పకడ్బందీ ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తోంది. టెక్నాలజీ వినియోగంపై రైతులకు అవగాహన కల్పి స్తోంది' అని వివరించారు. 'అత్యాధునిక సెన్సార్ల ద్వారా నేల స్వభావాన్ని రైతులు ముందే తెలుసుకోవచ్చు. ముందస్తు హెచ్చరిక వ్యవస్థల ద్వారా పురుగు మందుల వినియోగాన్ని తగ్గించొచ్చు. ఫలితంగా రసాయనాల కొనుగోలు ఖర్చు, శ్రమ గణనీయంగా తగ్గుతుంది. రైతులపై పడే ఆర్థిక భారం తగ్గుతుంది. పర్యావ రణానికి మేలు జరుగుతుంది. సుస్థిరమైన, క్లైమేట్-రెసిలియెంట్ వ్యవసాయ పద్ధతులకు మార్గం సుగమం అవుతుంది' అని చెప్పారు. అనంతరం... రాష్ట్రంలో గత రెండేళ్లుగా వేములవాడ కు సమీపంలోని మూడు గ్రామాల్లో 'ఫ్రాన్‌హోఫర్ హెచ్‌హెచ్ఐ' ఆధ్వర్యంలో అమలవుతున్న 'యాక్సిలరేటింగ్ క్లైమేట్-రెసిలియెంట్ అగ్రికల్చర్ ఇన్ తెలంగాణ' ప్రాజెక్టు పురోగతిని సమీక్షించారు. ఈ ప్రాజెక్టును రాష్ట్రవ్యాప్తంగా విస్తరించేందుకు చొరవ చూపాలని సంస్థ ప్రతినిధులను కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ ఛైర్మన్ ఎం.కోదండరెడ్డి, రాష్ట్ర సీడ్స్ కార్పోరేషన్ ఛైర్మన్ అన్వేష్ రెడ్డి, జర్మనీ రాయబార కార్యాల యం(న్యూఢిల్లీ) ఫుడ్, అగ్రికల్చర్ డివిజన్ హెడ్ వోల్కర్ క్లైమా, ఫ్రాన్ హోఫర్ హెచ్ హెచ్ ఐ ప్రతినిధులు డా.సెబాస్టియన్ బోస్సే, డా.రఘు చలిగంటి తదితరులు పాల్గొన్నారు.

